17వ
సూర్య
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
బుధవారం,20 డిశంబర్ 2023

బడే కృష్ణ ఆధ్వర్యంలో "జనసేన సై"

కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ సిటిలో జనసేన పార్టీ పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ సిటీ ఇంచార్జ్ ముత్తా శశిధర్ నాయకత్వంలో జిల్లా సంయుక్త కార్యదర్శి బడే కృష్ణ ఆధ్వర్యంలో "జనసేన సై" అనే వినూత్న కార్యక్రమం యాళ్ళ నాగేశ్వరరావునగర్, రంపం మిల్లు ప్రాంతంలో మంగళవారం చేపట్టడం జరిగింది.
ఈ సందర్భంగా ముత్తా శశిధర్ మాట్లాడుతూ చెత్త పనులతో, చెత్త పాలనతో మనతోను మన జీవితాలతోను ఆడుకుంటున్న ఈ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్రా అని అంటున్నాడనీ మరి ఇలాంటి ముఖ్యమంత్రికి ప్రజలు ఆటమొదలెడితే ఎలా ఉంటాదో మనందరం కలిసి చూపించాలన్నారు. మన ఇంట్లో పిల్లల చదువుల్లో స్కూళ్ళు విలీనం అని దూరం ఉన్న స్కూళ్ళకు పంపి వార్తి భవిష్యత్తుతో ఆడుకుంటున్నాడు, మన ఇళ్ళలోని పెద్దల జీవితాలతో పించను ఆలస్యం చేస్తు పెంచుతామన్నది దఫదఫాలు అంటూ ఆడుకుంటూ, ప్రతి ఇంటి నుండీ చెత్తపై పన్ను అని వసూలు చేస్తూ ఇలా చెప్పుకుంటూ పోతే అంతేలేదు చాంతాడులా సాగుతుందన్నారు. ఇంతదారుణంగా ఆడుతూ బాధ్యత లేకుండా ఆడుదాం ఆంధ్ర అని ఈ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కార్యక్రమాలు చేపడుతుంటే అందుకే నేను ఈరొజునుండీ పిలుపునిస్తున్నా జనసేన సై అంటూ ఈ చెత్త ప్రభుత్వంపై ఆటాడుదాం అని, పిల్లలకు ఇస్తున్న అమ్మఒడిలో రెండువేలు బాత్రూములు మరియు పారిశుధ్య పనులుకంటూ తగ్గిస్తున్న ఈ ప్రభుత్వంపై ఆటాడుదాం సై అంటున్నా, ఈ జనసేన సై కి మీ మద్దతునీయండని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాసిరెడ్డి శివ, మండపాక దుర్గాప్రసాద్, ఆకుల శ్రీనివాస్, మనోహర్లాల్ గుప్తా, వారి పెళ్లి ప్రసాద్, వెంపల దుర్గాప్రసాద్, గోగు సతీష్, గంపల ప్రసాద్, దారపు సతీష్, బోడపాటి మరియ తదితరులు పాల్గొన్నారు.

ఎలక్ట్రికల్ వైర్ మాఫియా



- యధేచ్ఛగా నకిలీ విద్యుత్ వైర్లు, ఫిట్టింగ్‌లు అమ్మకాలు
- రాజమహేంద్రవరం అడ్డాగా ఓ మార్వాడీ డాన్ ఆధీనంలో వ్యాపారం
- ఇతర రాష్ట్రాల నుంచి నకిలీ వైర్లు, ఫిట్టింగ్‌లు దిగుమతి
- హొల్‌సేల్‌గా ఎలక్ట్రికల్ షాపులకు సరఫరా
- రాజమండ్రి నుంచి ఉమ్మడి గోదావరి జిల్లాలో నెట్‌వర్క్
- అసలు కంపెనీల ప్రతినిధుల రాక.. తనిఖీలు
- జిఎస్‌టికి ఎగనామం

ఎలక్ట్రీషియన్‌రాసిన వివరాల ప్రకారం ఇంటికి విద్యుత్‌వైర్లు, ఫిట్టింగ్‌లు తెచ్చుకునేందుకు ఓ ఎలక్ట్రికల్ షాపునకు వెళ్ళాడు గుండుబోతుల బాబు. ఎలక్ట్రికల్ షాపు యజమాని బాబుతో మంచి నాణ్యమైన వైర్లు ఉన్నాయని, ఫినోలెక్స్, పాలికాబ్, డాక్టర్ ఫిక్స్‌ఇన్, హెవెల్స్ బ్రాండెడ్ పేర్లతో విద్యుత్ వైర్లు చూపించాడు. నూతనంగా కడుతున్న ఇంటికి సుమారుగా వైర్లకే రూ. లక్ష యాభై వేలు అయ్యింది. అయితే ఇచ్చిన ఫినోలెక్స్, పాలికాబ్ అన్నీ కూడా నకిలీ వైర్లే.. అసలుతో పోలిక ఒకేలా ఉన్నాయి. కానీ బరువులో తేడా ఉన్నాయి.వాడిన వెంటనే వైర్లలో ఉన్న కాపర్ అంతా నల్లగా రంగు మారింది. దీంతో బాబు లబోదిబోమన్నాడు. ఇలా చాలాచోట్ల రూ. కోట్లలో నకిలీ విద్యుత్ వైర్ల మాఫియా రెచ్చిపోయి అమ్మకాలు చేస్తోంది. అడ్డుకునే నాధుడే కనిపించడం లేదు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో యధేచ్ఛగా సాగుతున్న నకిలీ విద్యుత్ వైర్లు విక్రయాలపై ... మాఫియా రూ.కోట్ల దందాపై సూర్య బ్యూరో అందించిన క్షేత్రస్థాయిలో పరిశీలనాత్మక కథనం...

ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో

ఎలక్ట్రికల్ వ్యాపారులు కొందరు ఆర్థిక ప్రయోజనాల కోసం పెద్దమొత్తంలో నకిలీమరియు నాసిరకం విద్యుత్ ఫిట్టింగ్‌లు మరియు వైర్లను పెద్ద నెట్‌వర్క్‌గా మారి విక్రయిస్తున్నారు. రాజమహేంద్రవరానికి చెందిన ఓమార్వాడీ తన ఎలక్ట్రికల్ షాపును అడ్డు పెట్టుకుని పెద్ద నెట్‌వర్క్ తయారు చేశాడు.ఉమ్మడిగోదావరిజిల్లాలఅంతటా సామాన్యులు ప్రాణాలను ఫణంగా పెడుతున్నారు. అనేక నకిలీ వైర్లు ప్రసిద్ధి చెందిన కంపెనీల పేరుతో విక్రయించబడుతున్నాయి. నాసిరకం వైర్లవలన తరచుగా షాపుల ఆస్తులు, భవనాలలో మంటలు, ప్రాణ నష్టం, ఆస్తి నష్టానికి దారి తీస్తున్నాయి.

విద్యుత్ మాఫియా డాన్..

రాజమహేంద్రవరంలోని ఓ మార్వాడీ తన ఎలక్ట్రికల్ షాపులో యధేచ్ఛగా ప్రసిద్ధి చెందిన కంపెనీఫిల వైర్లకు నకిలీ తయారు చేసి వాటిని అక్కడ నుంచి గ్రామ గ్రామాన ఉన్న ఎలక్ట్రికల్ షాపులకు సరఫరా చేస్తూ రూ.కోట్లు అర్జిస్తున్నాడు. వైర్లపై 18% జిఎస్‌టి, ఫిట్టింగ్‌లపై 28% జిఎస్‌టి ప్రభుత్వానికి చెల్లించాలి. నకిలీ వైర్లకు 0 ట్యాక్స్‌తో రవాణా చేస్తున్నారు. లక్షలాది రూపాయల విలువైన నకిలీ వైర్లను, ఫిట్టింగ్‌లను రాజమండ్రి చేరవేసి, అక్కడ నుంచి వందలాది షాపులకు సరఫరా చేస్తున్నాడు ఈ డాన్ గుట్టుగా. ఈ నెట్‌వర్క్‌లో ప్రధానంగా కొందరు ఎలక్ట్రీషియన్లు భాగస్వాములుగా ఉన్నారు. ఓ ఇంటికి సుమారుగా మూడు లక్షల వరకు ఎలక్ట్రికల్‌కి అవుతుండగా... నకిలీ వైర్లతో లక్షలాది రూపాయలుఅర్జిస్తున్నారు.

పాలీకాబ్, ఫినోలెక్స్,హెవెల్స్...

ప్రముఖ కంపెనీల వైర్లనే టార్గెట్ చేస్తూ...వాటికి నకిలీలను తయారు చేసి మార్కెట్‌లో విడిచిపెడుతున్నారు.ఎన్ని చట్టాలు ఉన్నా ఇటువంటి మోసగాళ్ళను కట్టడి చేయలేక పోతున్నాయి. వినియోగదారుడు లక్షలు ఖర్చు పెడుతున్నా, నాణ్యమైన వస్తువులు అందడం లేదు. ఇటువంటి డాన్‌లు ప్రతీ నగరంలోనూ ఉన్నారు. నాణ్యమైన వైర్లు కొనుగోలు చేసేలా వినియోగదారులే జాగ్రత్త వహించాలి. పోలీసులు సరైన సెక్షన్‌లతో ఈ మోసగాళ్ళను అరెస్టు చేసి, ఇలా మోసగించాలంటే వెన్నులో వణుకు పుట్టేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

విద్యార్థులు అన్ని రంగాలలో నైపుణ్యం కలిగి ఉండాలి

- కిక్ బాక్సింగ్ చాంపియన్ షిప్‌లో మెడల్స్ సాధించిన పిల్లలు, కోచ్‌లను అభినందించిన సంగాని

కాకినాడ,మేజర్‌న్యూస్ : విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లోనూ నైపుణ్యం కలిగి ఉండాలని బిఎస్ పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు సంగాని బంగారు బాబు అన్నారు. విశాఖపట్నంలో ఈనెల 17వ తేదీన జరిగిన 13వ రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ 2023-నేషనల్ సెలక్షన్స్‌లో సంస్పాట్ మార్షల్ ఆర్ట్స్ స్పోర్ట్స్ అకాడమీ తరుపున పాల్గొన్న వినయ్ కుమార్ 30-35 కేజీ వెయిట్ కేటగిరి, వెలమ డింపుల్ 52-55కేజీ వెయిట్ లిఫ్ట్ కేటగిరీలో గోల్డ్ మెడల్ లు, శ్రీకాకుళం హరిచరణ్ 30-3 5కేజీ వెయిట్ కేటగిరీలో సిల్వర్‌మెడల్ సాధించారు. కాకినాడ బిఎస్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సంగాని బంగారుబాబుఆధ్వర్యంలో మెడల్స్ సాధించిన విద్యార్థులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీనియర్ న్యాయవాది దోమ దేవరాజ్ హాజరైయ్యారు.ఈ సందర్భంగా సంగాని మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడారంగంలోనూ నైపుణ్యత సాధించాలన్నారు. తమ లక్ష్య సాధన కోసం, శ్రమించి తామేంటో విజయాల ద్వారా చూపించి, ప్రతిభకు పేదరికం అడ్డు కాదని నిరూపించాలని సూచించారు. ఇంతటి ఘనవిజయం సాధించేందుకు సహకరించిన కోచ్ లు పినపోతు సత్యం, కామాడి ఆనంద్ వర్మ, సుల్తాన్ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్పోర్ట్ మార్షల్ ఆర్ట్స్ ఆంధ్రప్రదేశ్ ప్రెసిడెంట్ సంగాని బంగారు రాజు, సంస్పోర్ట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ సంగాని శ్రీనివాస్, బిఎస్‌పిఎస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులు ఆరోగ్యంపై దృష్టి సారించాలి

- ఎమ్మెల్యే ద్వారంపూడి

కాకినాడ, మేజర్ న్యూస్ : కార్మికులు ఆరోగ్యంపై దృష్టి సారించి ఆనందంగా జీవించాలని కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి ఆకాంక్షించారు. మంగళవారం ది కాకినాడ పోర్ట్ వర్కర్స్ పూల్, ఈఎస్ఐ ఆసుపత్రిల ఆధ్వర్యంలో కాకినాడ ఆవరణలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఎమ్మెల్యే ద్వారంపూడి ప్రారంభించారు. ఇటువంటి వైద్య శిబిరాలను కార్మికుల కుటుంబాలకు చెందిన సభ్యులు వినియోగించు కోవాలని సూచించారు. అనంతరం వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే పరిశీలన చేశారు. అనంతరం కార్మికులు అడిగిన సందేహాలను ఎమ్మెల్యే నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ద్వారంపూడి వీరభద్రరెడ్డి, కోకనాడ ఛాంబర్ అధ్యక్షుడు వి.వి. రాఘవులు, పోర్ట్ వర్కర్స్ పూల్ అధ్యక్షుడు ఏ.వి. చలం, కార్యదర్శి పి.వి. రావు, కస్టమ్స్ బ్రోకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం. సత్యనారాయణ, స్టీవ్డోర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గాదం మహేష్, డీప్ వాటర్ పోర్ట్ యూనియన్ అధ్యక్షుడు పట్టా ధనలక్ష్మి, కార్యదర్శి బలసాడి వీరబాబు, వినాయక డీప్ వాటర్ పోర్ట్ యూనియన్ ఇంచార్జ్ పినపోతు రాజు, టవ్వింగ్ బోట్స్ యూనియన్ అధ్యక్షులు ప్రెసింగి శ్రీను, కార్యదర్శి ఆకుల దుర్గారావు, ఈఎస్ఐ వైద్యులు ఎం.ఎం. హుస్సేన్, ఎ.వి. రామారావు, ఎన్. మురళీకృష్ణ, ఎం. జగదీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి స్థల పరిశీలన

అనపర్తి, మేజర్ న్యూస్ : అనపర్తి గ్రామంలోని, పాత రైల్వే గేట్ వద్ద ప్రజల సౌకర్యార్థం ఫుడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేయాలని చాలా కాల క్రితమే తలంపు తెచ్చినప్పటికీ ఎప్పుడు పూర్తవుతుందా అని ఎదురుచూస్తున్న ప్రజల ఆశలకు మార్గం ఏర్పడిందని అనుకోవాలి. అనపర్తి రైల్వే గేటు వద్ద పాదచారుల ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ ప్రతిపాదనను రైల్వే శాఖ అధికారులు రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజనీర్లు బి. రాజేంద్రప్రసాద్ లతో కలిసి మంగళవారం ఎమ్మెల్యే డా. సత్తి సూర్యనారాయణ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజమండ్రి పార్లమెంటు సభ్యులు మార్గాని భరత్ రామ్ పలుమార్లు రైల్వే అధికారులకు అనపర్తి రైల్వే స్టేషన్ పాత గేటు వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పై ప్రతిపాదనలు సమర్పించడం జరిగిందని, అనపర్తి రైల్వే గేటును రైల్వే శాఖ మూసివేయడం వలన నిత్యం పొరుగు గ్రామాల వారితోపాటు గ్రామంలో ప్రధానంగా విద్యార్థులు, మహిళలు వృద్ధులు, నడక మార్గముగా రైల్వే ట్రాక్ ను దాటుట ప్రమాదముగా మారిందని ఈ విషయాన్ని ఎంపీ మార్గాని భరత్ దృష్టికి తీసుకువెళ్లగా రైల్వే శాఖ ఈ ప్రాంతాన్ని పరిశీలించారని తెలిపారు. మూసివేసిన రైల్వే గేటు ప్రాంతంలో అండర్ పాసేజ్ పాదచారుల ఫుడ్ ఓవర్ బ్రిడ్జిని నిర్మించాలని, నియోజకవర్గానికి అనపర్తి కేంద్రంగా ఉన్నందున ఈ బ్రిడ్జి నిర్మాణం వలన ప్రజలకు చాలా ఉపయోగంగా ఉంటుందని అన్నారు.రైల్వే శాఖ త్వరితగతిన పనులు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), అనపర్తి టౌన్ అధ్యక్షులు రంగంపేట మండలం ఇంచార్జ్ నల్లమిల్లి మురళీమోహన బాలకృష్ణారెడ్డి, సత్తి వెంకట రామారెడ్డి, సత్తి త్రినాథ్ రెడ్డి ఎంపీటీసీ కొండేటి భీమేష్, మండల మహిళా విభాగం అధ్యక్షురాలు విజయ కుమారి,మిలట్రీ రెడ్డి, ఏ. బాబా రావు, తదితరులు పాల్గొన్నారు.

ర్యాలి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం

- పాల్గొన్న ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డి

ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ : మండలంలోని ర్యాలీ గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డి పాల్గొని ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొన్ని సమస్యలను గ్రామస్తులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునిపెన్నడూ లేని విధంగా ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని, వాటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కుండా అన్నపూర్ణ, జడ్పిటిసి బోర్డు సాయిబాబా, రాష్ట్ర ఔట్సోర్సింగ్ డైరెక్టర్ కప్పల శ్రీధర్, మండల పార్టీ కన్వీనర్ కనుమూరి శ్రీనివాసరాజు, ఎంపీడీవో నాతి బుజ్జి, తాసిల్దార్ డి.వి.ఎన్. అనిల్ కుమార్, సర్పంచ్ కొడమంచిలి పల్నాటి జైపాల్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

జనసైనికుడిని పరామర్శించిన జనసేన నాయకులు

పెరవలి, మేజర్ న్యూస్ : తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం జనసేన ఆత్మీయ సమావేశంకి విచ్చేసిన నిడదవోలు నియోజకవర్గం జనసేన సమన్వయ కర్త బోగవల్లి ప్రసాద్ తో పాటు వచ్చిన బైక్ ర్యాలీ లో వస్తున్న ఉసులుమర్రు జనసైనికుడు చౌదల్ల ప్రసాద్ (26) గుంతలో పడి తీవ్ర గాయలపాలయ్యారు. విషయం తెలుసుకున్న పెరవలి మండల జనసేన నాయకులు అధ్యక్షులు పిప్పర రవి డిసెంబర్ 19వ తేదీ మంగళవారం తణుకు లో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జనసైనికుడుని పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంకింక్షారు.వారి తల్లదండ్రులను కలిసి ఆసుపత్రి ఖర్చులకు ఆర్థిక సహాయం చేశారు .మీకు తోడుగా జనసేన పార్టీ,నాయకులు వుంటారని తెలిపారు. పిప్పర రవి వెంట జిల్లా కార్యవర్గ సభ్యులు తులా చినబాబు, పాలా వీరాస్వామి,మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు నందిప చక్రవర్తి,గ్రామ అధ్యక్షులు వీరవల్లి శ్రీను, ప్రత్తిపాటి ప్రసాద్, మారిసెట్టి రాంబాబు, సంగీత నాగు, రేలంగి రాజేష్, మేకల చక్రి, చొదపనీడి మూర్తి, నాగదొర తదితర నాయకులు పాల్గొన్నారు.

అన్నవరం దేవస్థానంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు

- ప్రారంభించిన దేవాదాయ శాఖ మంత్రి, దేవదాయ శాఖ కమిషనర్

అన్నవరం, మేజర్‌న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణస్వామివారి దేవస్థానంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను మంగళవారం మధ్యాహ్నం రెండుగంటలకు దేవాదాయ శాఖ మంత్రికొట్టుసత్యనారాయణ,దేవదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ మూర్తి ప్రారంభించడానికి విచ్చేశారు. ముందుగా మంత్రికుటుంబ సమేతంగా రత్నగిరికి విచ్చేశారు. దేవస్థానం ఇంచార్జ్ ఈవో శ్రీనివాస్ మూర్తి, అసిస్టెంట్ కమిషనర్ రమేష్ బాబు, పిఆర్వో దామెర్ల కృష్ణారావు ,ఆలయ ప్రధాన అర్చకులు కోట సుబ్రమణ్యం, పురోహితులు పూర్ణకుంభంతోస్వాగతం పలికారు. అనంతరం మంత్రి దంపతులు స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసి దర్శనం చేసుకున్నారు. దర్శనం అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం చేయగా దేవస్థానం అధికారులు స్వామివారి చిత్రపటాన్ని ప్రసాదాన్ని పట్టు వస్త్రాలను అందజేశారు. అనంతరం రామాలయం ప్రక్కన వార్షిక కళ్యాణ మండపంలో మంత్రి పూజా కార్యక్రమాలు నిర్వహించి,జ్యోతి ప్రజ్వలన చేసి శివ సదన్, రెండు కోట్లతో డార్మెటరీ, ట్రాఫిక్ ను రద్దీ తగ్గించడానికిఆదిశంకరమార్గ్ అని నామకరణం చేసి రూ.కోటి 45 లక్షలు, వనదుర్గం వారి ఆలయం వద్ద రింగ్‌రోడ్డు ఏర్పాటుకు రూ.13 లక్షల 60 వేలు, సత్యదేవుని సర్వీసు రోడ్డు రూ.40 లక్షలు వ్యయంతో తదితర అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పర్వత రాజబాబు, ఆర్ఐ భాస్కర్ ప్రసాద్, ట్రస్ట్ బోర్డు మెంబర్లు బొద్దాని విజయలక్ష్మి, దోమాడ సుందర్‌రావు, బద్రి, దత్తుడు, భూమారెడ్డి తదితరులు, దేవస్థానం పిఆర్ఓ దామెర్ల కృష్ణారావు, ఐవి రామారావు, పోల్నాటి లక్ష్మీనారాయణ, అన్నవరం ఎస్సై కిషోర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ వర్కర్లంటే ఈ ప్రభుత్వానికి చిన్నచూపా..?

- జీతాలు పెంచమని అడిగేందుకు ఈ రాష్ట్రంలో హక్కు లేదా..!
- 8వ రోజు ఆందోళనలో వక్తలు

వి.ఆర్.పురం,మేజర్‌న్యూస్:అంగనవాడీలఆందోళన,మండల కేంద్రంలో రేఖపల్లి జంక్షన్లో 8వ రోజుకు అంగన్వాడీల ఆందోళన కొనసాగింది. అంగన్వాడీల సమస్యలు రాష్ట్రప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని నినాదాలతో దద్దరిల్లింది. ఆందోళన ఒక రేంజ్లో కొనసాగుతుంది. ముఖ్య అతిథులుగా యు.టి.ఎఫ్. నాయకులు సున్నం రాజులు, యు.టి.ఎఫ్ రాష్ట్రకమిటీసభ్యులుసోడి నాగేశ్వరరావు ,పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీల సమ్మె స్పందించని రాష్ట్రప్రభుత్వం,వెంటనే స్పందించి సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో అంగన్వాడి వర్కర్ల యొక్క న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం గత8రోజులుగాసమ్మెజరుగుతుందని,వారుగుర్తు చేశారు. అంగన్వాడీ వర్కర్ల న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయకుండా. గ్రామాల్లో ఉన్నటువంటి అంగన్వాడి సెంటర్లను సచివాలయం సిబ్బంది,వాలంట్రీ లు, స్థానిక వెలుగు, అంగన్వాడి సెంటర్ల తాళాలు బద్దలుకొట్టి నిర్బంధం ప్రయోగించాలని ప్రయత్నం కొనసాగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తే రాబోయే కాలంలో జరిగే ఎన్నికల్లో ఘోర పరజయానికి సరిచూడాల్సిన పరిస్థితి వస్తుందని దీనిపై తగ్గేదే లేదని హెచ్చరించారు. అంగన్వాడీ వర్కర్స్‌తల్లి కంటే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్న అంగన్‌వాడీ వర్కర్లంటే ఈ దుర్మార్గపు ప్రభుత్వంకు చిన్నచూపాని వారు ప్రశ్నించారు.పనిచేసిన వారికి జీతాలు పెంచమని అడిగేందుకు ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హక్కు లేదా ! ప్రపంచాన్ని జయించిన హిట్లర్‌గుర్తులేదా!అంటూవారువిమర్శలు సంధించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వానికి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని తెలియదా అని వారన్నారు. తెలంగాణ కన్నా అదనంగా వేతనం ఇస్తానని ఆనాడు ప్రకటించి, ఈరోజు సమస్యలు పరిష్కారం చేయకుండా అంగన్వాడి వర్కర్లు పట్టించు కోకుండా ఉండటం ఏంటని వారు ఆవేదన వ్యక్తంచేశారు. సమస్యలు పరిష్కారంచేయాలని ఆందోళన చేస్తున్న అంగన్వాడీలను నిర్బంధాలకు గురిచేసి సమస్యలు పరిష్కారం చేరకుండా మొండిగా వ్యవహరిస్తుంది. వారు విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి అంగన్వాడి యొక్క న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయకపోతే పోరాటం ఉధృతం చేస్తామని,ఈసందర్భంగా ప్రభుత్వంనికి హెచ్చరికలు చేశారు.ఈ కార్యక్రమంలో యు.టి.ఎఫ్. మండల నాయకుడు రామకృష్ణ సి.ఐ.టి.యు. జిల్లా సహాయ కార్యదర్శి పూనం. సత్యనారాయణ, సి.పి.ఎం.పార్టీ మండల కార్యదర్శి సోయం చిన్నబాబు,సీనియర్ నాయకులు పంకు సత్తిబాబు, వడ్లది రమేష్, కారం సుందరయ్య, లక్ష్మణరావు, సిరపు. తాతబాబు, కుంజా కన్నయ్య, సోడి మల్లయ్య, హజరత్ గూటాల శ్రీనివాసరావు,తదితరులు హాజరయ్యారు.

జి.స్టాలిన్ బాబుకు జెఎన్టీయుకె పిహెచ్‌డి

కాకినాడ,మేజర్‌న్యూస్ : నిపుణుల బృందం సిఫార్సు మేరకు జి.స్టాలిన్ బాబు సిద్ధాంత వ్యాసం "ఆటోమేటెడ్ డయాగ్నసిస్ ఆఫ్ అల్జీమర్స్ డిసీజ్ ఫ్రమ్ ఎంఆర్ఐ: మెటా-హ్యూరిస్టిక్ అసిస్టెడ్ డీప్ లెర్నింగ్ మోడల్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది.

ఈయనకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు కంప్యూటర్ సైన్స్ & ఇంజనీరింగ్ (సిఎస్ఈ) విభాగంలో లభించినది. జి.స్టాలిన్ బాబు తన సిద్ధాంత వ్యాసాన్ని విజయనగరంలోని జెఎన్‌టియు గురజాడ విజయనగరం యూనివర్శిటీ సిఎస్ఈ విభాగం ప్రొఫెసర్ డా.ఆర్.రాజేశ్వరరావు మరియు పల్నాడు జిల్లా నరసారావుపేటలోని నరసారావుపేట ఇంజనీరింగ్ కాలేజ్ సిఎస్ఈ విభాగాధిపతి డా.ఎస్.ఎన్.తిరుమలరావు ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

ఆత్రేయపురంలో ఘనంగా విద్యా వైజ్ఞానిక ప్రదర్శన

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : మండలంలో విద్యా వైజ్ఞానిక ప్రదర్శన ఘనంగా నిర్వహించారు. మహాత్మా గాంధీ జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపీపీ కుండా అన్నపూర్ణ, జడ్పిటిసి బోనం సాయి బాబా, ఎంపీడీవో నాతి బుజ్జి, ఎంఈఓ వరప్రసాదరావు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించేందుకు ఈ వైజ్ఞానిక ప్రదర్శనలు దోహద పడతాయన్నారు. విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సాహించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ప్రోత్సాహిస్తే, రాబోయే రోజుల్లో శాస్త్రవేత్తలు కాగలరన్నారు. పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు శాస్త్రీయ పరిశోధనలపై ఆశక్తి పెంపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుబ్బలక్ష్మి, ఉత్తమ బి.వెంకటేశ్వర రావు, శివ కుమార్, నాగలక్ష్మి, లావణ్య, సుమ, రవిరాజు, ఎస్.వి.వి. ప్రసాద్, వాసుకి, వెంకటరాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకం

-నిత్య విద్యార్థి గా నిరంతరం నేర్చుకోవాల్సింది ఎంతో ఉంటుంది
-శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి
-కలెక్టర్ మాధవీలత, ఎస్పీ జగదీష్

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : ఎన్నికల నిర్వహణలో సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకమైనదని, ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలు ఖచ్చితంగా అమలు చేయాల్సి ఉంటుందని కలెక్టర్ డా. కె. మాధవీలత పేర్కొన్నారు. మంగళవారం స్థానిక సాయంత్రం స్థానిక జీ ఎస్ ఎల్ ఆడిటోరియంలో తూర్పు గోదావరి జిల్లా పరిధిలో గల సెక్టోరల్ అధికారులు, సెక్టార్ పోలీస్ అధికారులతో ఎన్నికల ప్రక్రియపై కలెక్టర్ డా. మాధవీలత, ఎస్పీ పి.జగదీష్, జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్, మునిసిపల్ కె.దినేష్ కుమార్, సహాయ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి, డిఆర్వో జీ. నరసింహులు కలసి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సెక్టోరల్ సెక్టార్ అధికారులు ఎన్నికల ప్రక్రియపై పూర్తిఅవగాహన కలిగి ఉండాలన్నారు. సమన్వయంతో పని చేయాల్సి ఉంటుందన్నారు. శిక్షణసామగ్రి, చేయాల్సిన, చేయకూడని, చెక్‌లిస్ట్, హ్యాండ్‌బుక్‌లు పంపిణీ, ఎన్నికలు సజావుగా నిర్వహించడంలో సెక్టోరల్ అధికారుల పాత్ర చాలా ముఖ్యమని అన్నారు. నిత్య విద్యార్థి గా గతంలో పనిచేసి ఉన్నా ఇంకా ఎంతో కొంత నేర్చుకోవాల్సింది ఉంటుందని పేర్కొన్నారు. సెక్టోరల్ అధికారులు తమ పరిధిలోని ప్రతి పోలింగ్‌స్టేషన్ సందర్శన చేయాలని, పోలింగ్ స్టేషన్లపై, రూట్ మ్యాప్‌పై పూర్తి అవగాహన కలిగిఉండాలన్నారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా సజావుగా ఎన్నికల నిర్వహణ కోసం సెక్టరల్ , సెక్టార్ ఆఫీసర్లు వారి పరిధిలో ఉన్న సెక్టార్ లో ఉన్న పోలింగ్ స్టేషన్‌ల మధ్య తిరుగుతూ ఉంటూ ఆయా ఓటింగ్ ప్రక్రియ లో వినియోగిస్తున్న ఈవిఎమ్, వివిపాట్ ల పనితీరు పై వివరాలు సేకరించాలాన్నారు. అవసరమైన పక్షంలో ఏదైనా ఈవిఎమ్, వివిపాట్ లను భర్తీ చేయడాన్ని నిర్ధరణ చేసే కీలక బాధ్యత వారిపైఉందనిపేర్కొన్నారు. ప్రతి ప్రిసైడింగ్ అధికారికి అందుబాటులో ఉండడంతోపాటు నిరంతరం సంప్రదింపులు జరపాల్సి ఉంటుందన్నారు. ఎన్నికలు స్వేచ్ఛగా మరియు న్యాయమైన పద్ధతిలో మరియు అంతరాయాలు లేకుండా నిర్వహించబడుతుందని నిర్ధారించుకోవాల్సిన కీలక బాధ్యత సెక్టరల్ అధికారిపై ఉందని కలెక్టర్ తెలిపారు. సెక్టరల్ అధికారిచెయ్యవలసిన, చెయ్యకూడని (డూస్, డోంట్స్) వాటిపై బుక్ లెట్స్ అందచెయ్యడం జరిగిందన్నారు. వాటిని పూర్తి స్థాయిలో చదివి ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని మాధవీలత స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అందచేసిన మెటీరియల్ తరచుగా పునఃచ్చరణ చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని 7 నియోజక వర్గాల పరిధిలో 175 సెక్టార్‌లలో అధికారుల్ని, పోలీసు అధికారులను నియమిస్తున్నట్లు ఎస్పీ పి. జగదీష్ తెలిపారు. సెక్టరల్ అధికారుల పనులు మరియు బాధ్యతలు, ముందస్తు ఎన్నికల బాధ్యత మరియు పోలింగ్ స్టేషన్ల గురించి, పోలింగ్ రోజున బాధ్యతలు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, పై సమగ్ర సమాచారం పై అవగాహన, సమన్వయం అవసరమని స్పష్టం చేశారు. జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ మాట్లాడుతూ, సెక్టరల్ అధికారి ఒక సెక్టార్‌కు ఇంచార్జిగా వ్యవహరించాల్సి ఉంటుందన్నారు. ఒకొక్క సెక్టార్ కి ఇద్దరు చొప్పున సెక్టరల్ అధికారులు నియమించామని, ఆమేరకు జిల్లాలో 175 మంది అధికారులు, 175 మంది పోలీసు అధికారులని నియమించామని

అన్నారు సెక్టరల్ ఆఫీసర్లు పోలింగ్ జరిగిన మొదటి రెండు గంటలలో అన్ని పోలింగ్ స్టేషన్‌లను సందర్శించి, పోలింగ్ స్టేషన్‌ల కోసం ఎన్నికల రిటర్నింగ్ అధికారికి పోల్ ప్రారంభ నివేదికను అందచెయ్యాల్సి ఉంటుందని అన్నారు. సెక్టార్ ఆఫీసర్ ఏదైనా ఈ వి ఎమ్ యొక్క పని చెయ్యకపోతే వాటి స్థానంలో పునఃస్థాపనను నిర్ధారించాల్సి ఉంటుందని అన్నారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమగ్ర సమాచారాన్ని వివరించారు. ఈ సమావేశంలో ఎస్పీ పి. జగదీష్, జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్, రాజమండ్రి అర్బన్ నియోజక వర్గ ఈ ఆర్ వో ఆర్ ఎం సి మునిసిపల్ కె. దినేష్ కుమార్, సహాయ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి, డిఆర్వో జీ. నరసింహులు, నియోజక వర్గ ఎన్నికల అధికారులు రాజానగరం-ఆర్డీవో ఏ. చైత్ర వర్షిణి, అనపర్తి - స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (గెయిల్ (ఐ) లిమిటెడ్) ఏబీవీఎస్కె శ్రీనివాస్, కొవ్వూరు - ఆర్డీవో కృష్ణ నాయక్, నిడదవోలు - స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, పి ఐ పి ఆర్ ఎమ్ సి యూనిట్, కొవ్వూరు ఎమ్ . ఝాన్సీ రాణి, రాజమండ్రి (రూరల్) ఎస్.డి.సి., ఎస్. సరళా వందనం, గోపాలపురం - ఓఎన్జీసి ఎస్.డి.సి.,ఎమ్. వెంకట సుధాకర్, సహాయ ఈఆర్‌వోలు, తహసిల్దార్లు, కలెక్టరేట్ ఎన్నికల సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

ప్రపంచ కప్ యోగా ఛాంపియన్లకు కమీషనర్ అభినందన

కాకినాడ, మేజర్ న్యూస్ : ఉత్తరప్రదేశ్ రాష్ట్రం, ఘజియాబాద్ (ఢిల్లీ ఎన్.సి.ఆర్.) లో జరిగిన ప్రపంచ కప్ యోగా ఫైనల్ పోటీలలో సిల్వర్ మెడల్, బ్రాంజ్ మెడల్ సాధించి నగరానికి చేరుకున్న యోగ ఛాంపియన్స్ కంబాల భాస్కర్ వెంకట సాయిరామ్, గంపల లహరి దుర్గ, శిక్షణ అందించిన జాతీయ యోగా కోచ్ ధర్మాడి దుర్గా శాంత ప్రసాద్ లకు మంగళవారం సాయింత్రం స్మార్ట్‌సిటీ భవన్ సమావేశ మందిరంలో కాకినాడ నగర కార్పొరేషన్ అధ్వర్యంలో అభినందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నగరపాలక సంస్థ కమిషనర్ నాగ నరసింహారావు , ప్రత్యేక అతిధులుగా మాజీ కార్పొరేటర్, బీజేపీ రాష్ట్ర మహిళ మోర్చా ప్రధాన కార్యదర్శి సాలగ్రామ లక్ష్మీ ప్రసన్న, ఆంధ్రప్రదేశ్ యోగ విద్యాపీఠం రాష్ట్ర అధ్యక్షుడు, ప్రముఖ యోగా గురువు చిట్టూరి చిట్టిబాబు లు పాల్గొన్నారు. అండర్-18 బాలుర విభాగంలో భాస్కర్ సాయిరాం, అండర్-14 బాలికల విభాగంలో లహరి దుర్గ లు ఈ ఘనత సాధించి రాష్ట్రానికే గర్వకారణంగా నిలవడం పట్ల కమీషనర్ నాగ నరసింహారావు హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ప్రపంచ కప్ యోగా విజేతలు భాస్కర్, లహరి దుర్గ, జాతీయ యోగా కోచ్ దుర్గా శాంత ప్రసాద్ లను దుశ్శాలువా, జ్ఞాపికలతో సత్కరించి, అభినందనలు తెలిపారు. యోగా క్రీడాకారులు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విజేతల తల్లిదండ్రులను, యోగ శిక్షకులును తయారు చేస్తు, యోగా క్రీడను ప్రోత్సాహిస్తున్న యోగా గురువు చిట్టూరి చిట్టిబాబుకి కమీషనర్ అభినందనలు తెలిపారు. మాజీ కార్పొరేటర్, బీజేపీ మహిళ నాయకురాలు సాలగ్రామ లక్ష్మీప్రసన్న విజేతలకు ప్రోత్సాహకాన్ని అందించారు. ఈ సందర్భంగా యోగా క్రీడాకారులకు సహకారం అందించిన ప్రజాప్రతినిధులకు, అధికారులకు, ప్రోత్సాహంఅందిస్తున్న మాజీకార్పొరేటర్, బిజెపి మహిళా నాయకురాలు సాలగ్రామ లక్ష్మీప్రసన్నకు యోగా గురువు చిట్టిబాబు కృతజ్ఞతలు తెలిపారు. విజేతలకు ఉదయ భానోజీ, మండపాక సూర్యనారాయణ మూర్తి, సర్వేశ్వరరావు, రామకృష్ణ, విజయలక్ష్మి, పరమేశ్వర రావు అభినందనలు తెలిపారు.

విలీన మండల జనసేన నాయకుల ఆత్మీయ సమావేశం

చింతూరు, మేజర్ న్యూస్ : విలీన మండలాల జనసేన పార్టీ సీనియర్ నాయకుల ఆత్మీయ సమావేశం చింతూరు మండల జనసేన అధ్యక్షులు మడివి రాజు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. జనసేన పార్టీ విధి విధానాలు, పార్టీ సిద్ధాంతాలు ఎలక్షన్లు దగ్గర పడుతున్నా తరుణంలో పార్టీలో జరుగుతున్న మార్పుల కోసం, అలానే టీడీపీ నాయకులతో కలిసి మనం నడవవలసిన విధానాలు కోసం చర్చ జరిగింది. నియోజకవర్గంలో అధికార వైసీపీ ని గద్దె దించటానికి మనం ఎలా కృషి చెయ్యాలి అనే అంశంతో, నియోజకవర్గంలో ప్రధాన సమస్య పోలవరం ముంపు మండలాల్లో జరుగుతున్న అన్యాయం కోసం ఎటువంటి కార్యక్రమాలు చెయ్యాలి, ఇరు పార్టీల అధినేతలు ముంపు సమస్యలను తీసుకెళ్ళి తగిన న్యాయం చెయ్యటానికి, అలానే 2013 భూసేకరణ అమలు చేసి ప్రతిఒక్క నిర్వాసితులకు న్యాయం చేసే విధంగా కార్యాచరణ చెయ్యాలని దిశ నిర్దిశా చెయ్యాలని చర్చించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అరకు పార్లమెంటరీ ఎడవల్లి భాస్కర్‌రావు పాల్గొనగా లోకేష్ యువ గళం కార్యక్రమం వలన ముఖ్య నాయకులు అందుబాటులో లేనివారిని ఫోన్ కాల్ ద్వారా మాట్లాడించడం జరిగింది. అలానే ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా లీగల్ సెల్ ఉపాధ్యక్షులు కాకి స్వామి, దేవిపట్నం మండల అధ్యక్షుడు చారపు వెంకటరాయుడు, జిల్లా సంయుక్త కార్యదర్శి నర్సి యార్రయ్య, సీనియర్ నాయకులు రాగాల సురేష్, కూనవరం మండల అధ్యక్షులు నరేంద్ర, కూనవరం టేకులబోరు పంచాయితీ ప్రెసిడెంట్ హేమంత్, కూనవరం జనసైనికులు, వి.ఆర్.పురం సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, ఎటపాక మండలం సీనియర్ నాయకులు మోలా సతీష్, చింతూరు మండలం జనసైనికులు మొదలైన వారు పాల్గొన్నారు.

ఎన్నికలు దగ్గరపడటంతో కొత్త నాటకాలు

కాకినాడ, మేజర్ న్యూస్ : నాలుగున్నర ఏండ్లు దోచుకో దాచుకో కార్యక్రమాలు చాపకింద నీరులా ఈ వై.సి.పి నాయకులు చేసుకుంటూ ప్రజలను దోచేసుకున్నారనీ ఇప్పుడు ఎన్నికలు దగ్గర పడటంతో సాధికార యాత్రలు, ఆడుదాం ఆంధ్రా లాంటి రక రకాల మాయలు చేస్తూ సరికొత్త నాటకాలకి తెరలేపుతున్నారని రాష్ట్ర సమ్యుక్త కార్యదర్శి వాసిరెడ్డి శివ మండిపడ్డారు. కాకినాడ సిటీ జనసేన పార్టీ ఇంచార్జ్ మరియు రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు ముత్తా శశిధర్ ఆదేశాలతో నాదెండ్ల మనోహర్ గారి మాట కాకినాడ సిటీలో అందరి నోట కార్యక్రమం రాష్ట్ర సమ్యుక్త కార్యదర్శి వాసిరెడ్డి శివ ఆధ్వర్యంలో స్థానిక గోల్డ్ మార్కెట్ సెంటరు వద్ద మంగళవారం జరిగింది. రాష్ట్ర సమ్యుక్త కార్యదర్శి వాసిరెడ్డి శివ మాట్లాడుతూ నాలుగున్నర ఏండ్లు దోచుకో దాచుకో కార్యక్రమాలు చాపకింద నీరులా ఈ వై.సి.పి నాయకులు చేసుకుంటూ ప్రజలను దోచేసుకున్నారనీ ఇప్పుడు ఎన్నికలు దగ్గర పడటంతో సాధికార యాత్రలు, ఆడుదాం ఆంధ్రా లాంటి రక రకాల మాయలు చేస్తూ సరికొత్త నాటకాలకి తెరలేపుతున్నారన్నారు. ఈ ముఖ్యమంత్రి చేసిన అవినీతికి ఫలితం ప్రజలు తమ రక్తాన్ని చెమటగా మార్చి రకరకాల పన్నులు కడుతూ గగ్గోలు పెడుతున్నారన్నారు. ఒక్క టి.డి.ఆర్ బాండుల విషయంలోనే రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని వేల కోట్లు మేసేసరని వింటున్నామనీ, మరి విననివి ఇంకెన్నో అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి బడే కృష్ణ, ఆకుల శ్రీను, వరద దొరబాబు, వాసిరెడ్డి సతీష్, పోలిశెట్టి రామారావు, మనోహర్లాల్ గుప్తా, చొడిపల్లి సత్యవతి, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉచితాలు పేరుతో ప్రజలను మోసం చేస్తున్న వైయస్ జగన్

- బిజెపికి మద్దతునిచ్చే పార్టీలను రేపు రాబోయే ఎన్నికల్లో ఓడించాలి
- భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర(=ఆ×)ఆర్గనైజింగ్ కార్యదర్శి రంబాల సతీష్ పిలుపు

కాకినాడ, మేజర్‌న్యూస్ : భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ (ఆర్‌సిపిఐ) కాకినాడ జిల్లా ఆర్గనైజింగ్ కమిటీ సమావేశం కాకినాడ పార్టీ కార్యాలయంలో ఉప్పాడ అప్పారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రంబాల సతీష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జితుకుమార్, బొత్స యేసు పాల్గొన్నారు. 14మందితో కమిటీ ఏర్పాటు చేశారు. కాకినాడ పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా డి.నారాయణమూర్తి, సహాయ కార్యదర్శిగా వి.మంగదేవిను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. తదుపరి ఐదుగురు కార్యవర్గ సభ్యులను కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నది. ముఖ్యఅతిథిగా పాల్గొన్నా పార్టీ రాష్ట్ర కార్యదర్శి రంబాల సతీష్ మాట్లాడుతూ ఉచితాలు పేరుతో జగన్మోహన్ రెడ్డి ప్రజలను మోసం చేస్తున్నారని, రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి, కనీస మౌలిక సదుపాయాలు కల్పించకుండా, నరేంద్ర మోడీ అనుసరిస్తున్న విధానాలకు మద్దతు తెలియజేస్తూ కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. రాబోయే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని తెలియజేస్తూ, భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ ఆర్‌సిపిఐ ఆధ్వర్యంలో వైయస్సార్సీపి ప్రభుత్వ తీరును ప్రజలు ముందుకు తీసుకువెళ్తామని రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తామని తెలియజేశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జితుక కుమార్ మాట్లాడుతూ అంగన్వాడి ఆశా వర్కర్లు చేస్తున్న పోరాటానికి మద్దతు తెలియజేశారు. ప్రభుత్వ నిరంకుశ వైఖరికి మరోసారి అర్థం పడుతుందని గుర్తు చేస్తూ తక్షణమే అంగన్వాడీల డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశానికి పార్టీసభ్యులు,అత్తిలి బాల సూర్యనారాయణ, టి.శ్రీను, రామకృష్ణ, శివాజీ సి.హెచ్.శివాజీ, బి.సూరిబాబు,ఆదిబాబు, తాతీలు, శ్రీను, పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఎపిపిఎస్సీలో ఎగ్జిక్యూటివ్, నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టులకు ప్రిలిమినరీ ఉచిత శిక్షణ

కాకినాడ, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ద్వారా ఎపిపిఎస్సీ వారు నిర్వహించు గ్రూప్-1 మరియు గ్రూప్-2 ఎగ్జిక్యూటివ్ పోస్ట్స్ మరియు నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టులకు ప్రిలిమినరీ పరీక్ష కొరకు అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇచ్చుటకు ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ వారు నిర్ణయించారని, బి.సి, ఈ.బి.సి, ఎస్.సి మరియు ఎస్.టి అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా వెనకబడిన తరగతుల అధ్యయన కేంద్రము, రాజమహేంద్ర వరం వారికి ధరఖాస్తు చేసుకోవాలని కాకినాడ జిల్లా బి.సి. సంక్షేమం మరియు సాధికారత అధికారిణి ఎన్. రాజేశ్వరి ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. ప్రిలిమినరీ పరీక్ష కొరకు సిద్ధపడుతున్న అభ్యర్థులకు ఎపిపిఎస్సీ వారు నిర్వహించబోయే గ్రూప్-1 మరియు గ్రూప్-11 ఎగ్జిక్యూటివ్ మరియు నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టులకు ప్రీపేర్ అవుతున్న అభ్యర్థులకు వెనకబడిన తరగతుల సంక్షేమశాఖ ద్వారా వెనకబడిన తరగతుల అధ్యయన కేంద్రము రాజమహేంద్రవరం నందు ఉచిత శిక్షణ ఇవ్వబడును. గ్రూప్-11 కు ఈనెల 22 వతేదీ లోగా దరఖాస్తు చేసుకొనవలసి ఉంటుందని, 100 మంది అభ్యర్థులకు ఈ నెల 27వ తేదీ నుండి 50 రోజుల పాటు ఉచిత శిక్షణతో పాటు స్టయిఫండ్ మరియు స్టడీ మెటీరియల్' ఏర్పాటు చేయబడుతుందని, అలాగే గ్రూప్-1 అభ్యర్థులు ఈ నెల 31వ తేదీ లోగా దరఖాస్తు చేసుకొనవలసి ఉంటుందని, 60 మంది అభ్యర్థులకు జనవరి నెల 5వ తేదీ నుండి 60 రోజుల పాటు ఉచిత శిక్షణతోపాటు స్టయిఫండ్ మరియు స్టడీ మెటీరియల్ ఏర్పాటు చేయబడుతుందని తెలిపారు. అభ్యర్థుల యొక్క ఎంపిక విధానం డిగ్రీలో వచ్చిన మార్కుల మెరిట్ ప్రాతిపదికపై ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. రెండు నెలల శిక్షణ కాలంలో 60మంది అభ్యర్థులకు స్టయిఫండు మరియు బుక్ అలువెన్స్ ఇవ్వబడునన్నారు. ఉచిత శిక్షణ కొరకు కాకినాడ జిల్లా, తూర్పుగోదావరి జిల్లా, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా,అల్లూరి సీతారామరాజు జిల్లాలోని అభ్యర్థులు ధరఖాస్తు చేసుకొనవలెను. అభ్యర్థులు తమ పూర్తి బయోడేటాతో పాటూ అన్ని విద్యార్హతలు నకలను, రూ. 1 లక్ష (1,00,000) లోపు ఆదాయం సర్టిఫికేట్, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, రూ. 10/- పోస్టల్ స్టాంపులు అంటించిన సొంత చిరునామా గల కవరు ధరఖాస్తుకు జతపరచి ది.26-12-2023 తేదిలోగా సంచాలకులు, వెనకబడిన తరగతులు అధ్యాయన కేంద్రము, ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల కాంపౌండ్, వై.జంక్షన్ దగ్గర, రాజమండ్రి వారికి పంపవలసినదిగా కాకినాడ జిల్లా బి.సి. సంక్షేమం మరియు సాధికారత అధికారిణి ఎన్. రాజేశ్వరి తెలిపారు. ఏదేని ఇతర సమాచారం కొరకు పి.సత్యరమేష్, స్టడీ సర్కిల్ డైరెక్టర్ వారిని ఈ నెంబర్లలో 0883-2421129, 9393934825, 7075511788 సంప్రదించాలని తెలిపారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

రంపచోడవరం,మేజర్‌న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1996- 1997 సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు 25 సంవత్సరాల తర్వాత మళ్లీ ఒకసారి కలిసి ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారంతా తాము చదివిన ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు వెళ్లి గత జ్ఞాపకాలను నేమరవేసుకొని మరలా విద్యార్థులుగా మారి సందడి చేశారు. సుదూర ప్రాంతాలు నుండి వచ్చిన వీరు తాము చదువుకున్న పాఠశాలలో కాసేపు సందడిగా గడిపి పాత రోజులను గుర్తుకు తెచ్చుకొని ఆనందంగా, ఉల్లాసంగా గడిపారు. ఈ సందర్భంగా కొంతమంది మాట్లాడుతూ ఆనాటి స్నేహితుల ప్రేమ, అనుబంధాలు ఈనాడు కనిపించడం లేదని, పాతికేళ్ళు గడిచినా ఆదే అభిమానం ఉండడం ఆనందంగా ఉందన్నారు. అంతేకాకుండా పాఠశాలలో చదివిన రోజులు నేటికీ కళ్లముందు కదలాడుతూనే ఉన్నాయని, బ్రతుకుతెరువు కోసం ఎక్కడెక్కడికో వెళ్లి జీవిస్తున్నా మరలా ఒకసారి ఈ విధంగా కలవడం చాలా ఆనందంగా ఉందని భావోద్వేగంతో వారి సంతోషాన్ని వ్యక్తం చేశారు. పూర్వ విద్యార్థులలో కొందరు మాత్రమే హాజరయ్యారని, ఈసారి అందరూ కలిసేలా చర్యలు తీసుకొని పాఠశాల అభివృద్ధికి తమవంతు సాయం అందించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. అనంతరం ప్రముఖ పర్యాటక ప్రాంతం మారేడుమిల్లి వెళ్లి విందులో పాల్గొన్నారు. పూర్వ విద్యార్థులు తమ కష్టసుఖాలను పంచుకొని, ఎవరికివారు తమ ఊర్లకు చేరుకున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం, విశాఖపట్నం, హైదరాబాద్, రాజమహేంద్రవరం, విజయవాడ తదితర ప్రాంతాల నుంచి వచ్చిన పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

18వ డివిజన్‌లో జనసేన 'ప్రజా చైతన్య పోరాటం' యాత్ర

కాకినాడ, మేజర్ న్యూస్ : జనసేన పార్టీ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు మరియు కాకినాడ సిటీ ఇంచార్జ్ ముత్తా శశిధర్ సూచనలతో డివిజన్ నాయకురాలు బండి సుజాత ఆధ్వర్యంలో 18వ డివిజన్ సాయిబాబా గుడి ప్రాంతంలో ప్రజా చైతన్య పోరాటం యాత్ర మంగళవారం జరిగినది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ శ్రేణులు ఈ ప్రాంతంలో తిరుగుతూ ప్రజా సమస్యలను వాకబు చేసారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు ప్రతిదానికీ రోడ్డు మీదకు రారనీ, సాధ్యమైనంత వరకు ఓపికపట్టి వేచి చూస్తారనీ, మరీ మితిమీరిపోతే బయటకు వస్తారన్నారు. దీనికి నిదర్శనమే అంగన్వాడీల కార్యాలయాల తాళాలను సచివాలయం ఉద్యోగులు బద్దలుకొడుతుంటే అడ్డుపడటమే కాకుండా వారిమీద పోలీసు కంప్లెంట్లు ఇవ్వడం అని పేర్కొన్నారు. ఉద్యోగులు సహనం కోల్పోడం అంటే ఈ వై.సి.పి. ప్రభుత్వానికి మరియు ముఖ్యమంత్రికి పాలనపై పట్టు తప్పిందని అర్థమనీ, తక్షణమే ముఖ్యమంత్రి తన పదవి నుంచీ గౌరవంగా తప్పుకుంటే హుందాగా ఉంటుందనీ లేకపోతే రాబోయే ఎన్నికలలో ప్రజలే దించెస్తారన్నారు. ప్రజలలో చైతన్యమే ప్రభుత్వానికి కళ్ళాలు మరియు కట్టడి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బండి సుజాత, సోనీ ఫ్లోరెన్స్, దీప్తి, శ్రావణి, జానకమ్మ, గంటా సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

అంగనవాడీల వంటా వార్పూ

కాకినాడ,మేజర్‌న్యూస్ : అంగన్వాడి వర్కర్లు హెల్పర్లు 9వ రోజు సమ్మెలో భాగంగా వంటావార్పు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వంటావార్పు కార్యక్రమాన్ని అంగన్వాడీ వర్కర్స్ & హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ చంద్రావతి ప్రారంభించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి వర్కర్ల సమస్యల పరిష్కారం చేయకుండా కాలయాపన చేస్తుందని, నేటికి తొమ్మిది రోజుల నుంచి అంగన్వాడి వర్కర్లు హెల్పర్లు సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ వైఖరిలో చలనం లేదని అన్నారు. ఈరోజు వంటావార్పు కార్యక్రమం ద్వారా ప్రభుత్వానికి తమ నిరసన తెలియజేస్తున్నామని తెలియజేశారు. పక్క రాష్ట్రం తెలంగాణలో నూతనంగా ఏర్పడినటువంటి ప్రభుత్వం అంగన్వాడి వర్కర్లకు 18 వేల రూపాయలు ఇస్తానని ప్రకటించడం చాలా ఆనందంగా ఉందని, ఆంధ్ర రాష్ట్రంలో కూడా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పక్క రాష్ట్రం ఇస్తున్నటువంటి పక్క రాష్ట్రం ఇస్తున్న వేతనాలనైనా ఈ రాష్ట్రంలో అమలు చేయాలని అన్నారు. అధికారంలోకి వచ్చేటప్పుడు జగన్ నేను ఉన్నాను, నేను విన్నాను, నేను చూశాను అని, నేడు అంగనవాడి మహిళల

రైతులు ప్రయోజనం కోసమే ఆర్థిక సహాయం

రంపచోడవరం, మేజర్ న్యూస్ : గిరిజన రైతులు వ్యవసాయ అవసరాలకు ఆర్థిక సహాయం చేస్తున్నామని గిరిజన మిత్ర డాక్టర్ ఉదయం శ్రీనివాస్ పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం బి.వెలమలకోట గ్రామంలో గిరిజన మిత్ర ఏర్పాటు చేసిన సకలజన రైతు ఉత్పత్తిదారుల సంఘానికి మన్యం కో-ఆపరేటివ్ సొసైటీ ద్వారా అయిదు లక్షల రూపాయిలు అభివృద్ధి చెందడం కోసం పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి డాక్టర్ ఉదయ శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యంగా రైతు సంఘాలు ద్వారా గిరిజన రైతులకు అనేక ఉపయోగాలు ఉన్నాయని తెలిపారు. రైతులు వ్యవసాయం కోసం విత్తనాలు, మొక్కలు, ఎరువులు, యంత్ర పరికరాలు కోసం అనేక రకాలుగా ఈ సహాయం వినియోగించుకోవచ్చని తెలిపారు. బి.వెలమలకోట సకలజన రైతు ఉత్పత్తిదారుల సంఘంలో చేరి రైతులు స్వయం అభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వంతల అచ్చియమ్మ, గిరిజన సంఘం నాయకులు సిరిమల్లెరెడ్డి, సంస్థ సభ్యులు నాగేశ్వరరావు, బుల్లిదొర, గ్రామ పెద్దలు సారపు నరసింహమూర్తి, రాజన్న దొర, పొడియం బుల్లిదొర, యువ రైతులు పాల్గొన్నారు.

ఎం.వి.శ్రీకాంత్‌కి జెఎన్టీయుకె పిహెచ్‌డి

కాకినాడ, మేజర్ న్యూస్ : నిపుణుల బృందం సిఫార్సు మేరకు ఎం.వి.శ్రీకాంత్ సిద్ధాంత వ్యాసం "సమ్ యాస్పక్ట్స్ ఆఫ్ ద డిజైన్ అండ్ డెవలప్‌మెంట్ ఆఫ్ ఏడిఆర్‌సి కంట్రోలర్స్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈయనకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ (ఈఈఈ) విభాగంలో లభించినది. ఎం.వి.శ్రీకాంత్ తన సిద్ధాంత వ్యాసాన్ని తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్‌లోని జెఎన్‌టియుహెచ్ యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఈఈఈ విభాగం ప్రొఫెసర్ డా.ఎన్.యాదయ్య ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె విరమించేది లేదు - సిఐటియు

కొవ్వూరు,మేజర్‌న్యూస్ : సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె విరమించేది లేదనీ, ప్రభుత్వ బెదిరింపులు మానుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం సుందర బాబు ప్రధాన కార్యదర్శి లోవరాజు హితవు పలికారు. తాళాలు పగలగొట్టినంత సులభం కాదు అంగన్వాడీ సెంటర్ నిర్వహించడం అని అన్నారు. పాదయాత్రలో ఇచ్చిన హామీని నెరవేర్చమంటే అంగన్వాడీలకు బెదిరింపులు ఏంటి తెలంగాణ కంటే అదనంగా జీతాలు చెల్లిస్తానని జగన్ ఇచ్చిన హామీ నెరవేర్చా లని ప్రభుత్వ ఉన్నతఅధికారులు ఆర్థికడిమాండ్లు తప్పఅన్ని పరిష్కరిస్తా మనడంలో అర్థంలేదని అన్నారు.మంగళవారం 8వరోజు స్థానిక ఆర్డీవో కార్యాలయం వద్దసమ్మె ఏ.పి అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్‌మాణిక్యాంబ ప్రారంభించి అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా ఎం.సుందర్ బాబు బి.రాజు లోవ మాట్లాడుతూ సమ్మె ప్రారంభమై ఏడు రోజులు గడుస్తున్నా ప్రభుత్వ వైఖరిలో మార్పు రాలేదని, తెలంగాణాలో ఏర్పడిన నూతన ప్రభుత్వం అంగన్వాడీ టీచరుకు 18వేలు, ఆయలకు 13500 వేతనం పెంచుతూ ఉత్తత్యులు విడుదల చేయడాన్ని హర్షిస్తున్నామన్నారు.. ఆంధ్ర రాష్ట్రంలో మాత్రం నాలుగున్నర ఏళ్లుగా అధిక ధరలతో సతమతమవుతున్న అంగన్వాడీలు కనీస వేతనాలు చెల్లించమంటే జగన్ ప్రభుత్వం నిరాకరిస్తుందని,

కావున రాబోయే ఎన్నికల్లో జగన్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి అంగన్వాడీలందరూ సిద్ధపడాలని పిలుపునిచ్చారు. అంగన్వాడీ సెంటర్ల అద్దెలు సైతం ఆయమ్మ, టీచరు తమ జీతాలలోంచి చెల్లిస్తూ పేదల పిల్లలకు పౌష్టికాహారం అందించే పనిని నిర్విరామంగా సాగిస్తున్నారని, జగన్ ప్రభుత్వం అద్దెలు చెల్లించకుండా నెలల తరబడి పెండింగ్ పెట్టి అంగన్వాడీ టీచర్ల చేత గొడ్డు చాకిరీ చేయించుకుంటున్నారని విమర్శించారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 2018లో అంగన్వాడీలకు చెల్లించే కేంద్ర వాటాలో వెయ్యి రూపాయలు పెంచుతానని ప్రకటించి ఆరేళ్లు గడుస్తున్నా ఒక్క రూపాయి నేటికి చెల్లించలేదని, పైపెచ్చు ఐసిడిఎస్ బడ్జెట్ కేటాయింపులను కుదించి పేదల పిల్లలకు, గర్భిణీలకు పౌష్టికాహారాన్ని దూరం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం అంగన్వాడీలకు కనీస వేతనం 26,000 చెల్లించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు ఏళ్ళులక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైఖరి మారకపోతే మిలిటెంట్ పోరాటాలకు సిద్ధపడతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే, కొవ్వూరు జనసేన ఇన్చార్జి టీవీ రామారావు ,న్యాయవాదులు ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కే పోచమ్మ తదితరులు మంగళవారం సమ్మెకు మద్దతు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కొవ్వూరు ప్రాజెక్టు నాయకులు వసంతాడ శ్రీదేవి, చీర దుర్గాభవాని, బందలపాటి పద్మజ,ఆలమండ నరసమాంబ, నేతల శాంత కుమారి,వేలంగి మధురవల్లి,దమ్ము అమరావతి,ఆర్ జ్యోతి, కే భాస్కరం,జక్కల మణి, మంగుతాయారు తదితరులు పాల్గొన్నారు.

టి.వీరన్నకు జెఎన్టీయుకె పిహెచ్‌డి

కాకినాడ, మేజర్ న్యూస్ : నిపుణుల బృందం సిఫార్సు మేరకు టి.వీరన్న సిద్ధాంత వ్యాసం "ఏన్ ఇంప్రూవ్డ్ డేటా లింకేజ్ ప్రొసీజర్ టు హ్యాండిల్ యాట్రిబ్యూట్ రిప్రజంటేషన్ అండ్ అప్లయింగ్ టు ఇంట్రషన్ డిటెక్షన్ సిస్టమ్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈయనకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు కంప్యూటర్ సైన్స్ & ఇంజనీరింగ్ (సిఎస్ఈ) విభాగంలో లభించినది. టి.వీరన్న తన సిద్ధాంత వ్యాసాన్ని కృష్ణా జిల్లా మచిలీ పట్నంలోని కృష్ణా యూనివర్శిటీ కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డా.ఆర్.కిరణ్ కుమార్ ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

అన్నదాన భవన నిర్మాణానికి విరాళాలు

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి అన్నదాన భవన నిర్మాణానికి గాజువాకకు చెందిన యం.సాయి రితేష్ రూ.10,116 లు; యానాంకు చెందిన డి.వెంకట లక్ష్మీ కుమారి రూ.10,116 లు; వాడపాలెంకు చెందిన బి.పెద వెర్రియ్య, పార్వతి దంపతులు రూ.10,116 లు; కొత్తపేటకు చెందిన డి.ఉదయ భాస్కర్, నాగ శిరీష దంపతులు రూ.10,116 లు; గోపాలపురంకు చెందిన ఆర్.ఎస్.ఎస్.వి. సుబ్రహ్మణ్యం రూ.10,116లు; భద్రాద్రి కొత్తగూడెంకు చెందిన వి.నరసింహారావు, విష్ణుమాంభ దంపతులు రూ.10,116 లు; తణుకు కు చెందిన జి.ఏస్. రామచంద్రరావు రూ.25 వేలు; రాజమండ్రికి చెందిన జి.సూర్యచంద్ర ప్రసాద్, సుహాసిని దంపతులు రూ.10,116 లు విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ఈవో ముదునూరు సత్యనారాయణ రాజు, కమిటీ సభ్యులు, సిబ్బంది స్వామివారి చిత్రపటం అందించారు.

విద్యా వనరులు కేంద్ర సిబ్బందికి నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన యుటిఎఫ్

కూనవరం, మేజర్ న్యూస్ : మండలం విద్యావనరులు కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న ఐదుగురు సిబ్బందికి గత నాలుగు నెలలుగా జీతాలు లేక అనేక ఇబ్బందులకు పాల్పడుతున్న సి.ఆర్.పిలు, అటెండర్ మరియు కంప్యూటర్ సిబ్బందికి ఈ రోజు యు.టి.ఎఫ్.కూనవరం మండల కమిటీ తరపున నిత్యావసర సరుకులైన బియ్యం 25 కిలోలు,మంచి నూనె, కూరగాయలు, కందిపప్పు, టామాట, బంగాళదుంపలు, చింతపండు,కారం, పసుపు, ఉల్లిపాయలు, సర్ఫ్, సుబ్బులు,ముల్కాడలు తదితర వస్తువులను ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష/ప్రధాన కార్యదర్శులు అనిగె.నాగేశ్వరావు,పి. కన్నారావు మాట్లాడుతూ సామాజిక స్పృహ కలిగిన యు.టి.ఎఫ్.సంఘం గా ఈ చిన్న పాటి సహాయార్థం అందరి ఉపాధ్యాయులు సహకారంతో ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు తుష్టి.సుబ్బారావు,యం.రాంబాబు,బపన్న దొర, రజినీ కుమార్ రెడ్డి,సీత, సత్యవతి,శాంత, కుమారి,మహాతి, గౌతమి,ప్రమీళ,నాగ దుర్గ, యశోద తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ సెంటర్ తాళాలు పగులగొడితే ఊరుకుంటామా..?

- ఇది మంచి పద్ధతి కాదు
- ఎం.పి.టి.సి.పూనెం ప్రదీప్ కుమార్

వి.ఆర్.పురం,మేజర్‌న్యూస్ : అంగన్వాడీ సెంటర్ తాళాలు పలగకొట్టి వేరే డిపార్ట్మెంట్‌తో సెంటర్లు నడపాలని ప్రయత్నం చేయడం మంచి పద్ధతి కాదని, అధికారులు, ప్రభుత్వం వారి (అంగన్వాడీల) స్థితిగతులపై ఆలోచ చేయాలని ఎం.పి.టి.సి.పూనెం ప్రదీప్ కుమార్, రాష్ట్ర ప్రభుత్వానికి,అధికారులకు,విజ్ఞప్తి చేశారు. మంగళవారం ప్రెస్ నోట్ విడుదల చేశారు. పనికి తగినఫలితం కూడా ఇవ్వకుండా కనీసవేతనాలు,ఇచ్చినహామీలు,అమలు చేయ మని 8 రోజులుగా ఆందోళనలు చేస్తుంటే కనీసం వారిపై జాలి, కనికరంలేకుండా! వ్యవహారించడం తగదని ఆయన అన్నారు. ఎన్నికలవేళ ప్రభుత్వం స్పందించక పోవడం,విద్దురంగా ఉందని వాపోయారు. పతనానికి చేరువలోఉన్నా పంతానికి వెళ్లడంలో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. తాళాలు పలగ కొట్టి వేరే వారితో డ్యూటీ చేయించాలని చూస్తే ఊరుకోం మని హెచ్చరించారు.

కొనసాగుతున్న అంగన్వాడీల ఆందోళన

రంపచోడవరం మేజర్ న్యూస్ : రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాల ఆందోళన కొనసాగుతోంది. అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్స్, మినీ అంగన్వాడీ కేంద్రాలు కార్యకర్తలు వారి న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని చేపట్టిన సమ్మె ఎనిమిదో రోజుకు చేరుకుంది. అంగన్వాడీ సమ్మెలో భాగంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ ఆధ్వర్యంలో రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ మీదుగా ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఐటీడీఏ వద్దకు వెళ్లి ఏపిఓకు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఇచ్చేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకోవటంతో ఐటీడీఏ ముందు బైఠాయించి అంగన్వాడీ కార్యకర్తలు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ మాట్లాడుతూ అంగన్వాడీలు గత వారం రోజులుగా శాంతియుతంగా దీక్షలు చేస్తుంటే వారిని రెచ్చగొట్టే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆరోపించారు. అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్స్ ఒక పక్క వారి డిమాండ్ల పరిష్కారం కోసం పోరాడుతుంటే ప్రభుత్వం మాత్రం అంగన్వాడీ కేంద్రాలు తాళాలను బద్దలు కొట్టించే పనిలో నిమగ్నమై ఉందన్నారు. ఈ విధంగా తాళాలను బద్దలు కొట్టడం అంగన్వాడీ కేంద్రాలను ఓపెన్ చేయకుండా చూస్తామని ఐటీడీఏ పీవో స్పష్టమైన హామీ ఇస్తేనే ఈ నిరసన కార్యక్రమాన్ని నిలుపుదల చేస్తామన్నారు. అలాగే అంగన్వాడీ కార్యకర్తలకు కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని, మినీ అంగన్వాడీ లను అంగన్వాడీలుగా గుర్తించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, 2017 నుండి పెండింగ్ ఉన్న ఇతర బకాయిలు చెల్లించాలని, లబ్ధిదారులకు నాణ్యమైన సరుకులు పంపిణీ చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ రాష్ట్రం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం ఐటీడీఏ ఏపీవో శ్రీనివాస్ ఐటీడీఏ పీవోతో మాట్లాడి అంగన్వాడీ కేంద్రాలు తాళాలు బద్దలు కొట్టకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో వినతి పత్రం సమర్పించి నిరసన కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి నిర్మల, నాయకులు రాణి, రామలక్ష్మి, రత్నకుమారి, వెంకటలక్ష్మి, బేబీ రాణి, సింగారమ్మ, నాగదేవి, ప్రసూన, బేబీ, చిన్ని కుమారి, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

'ఓటు'పై విస్తృత ప్రచారం

- నేడు నగరంలో బైక్ ర్యాలీ - ప్రారంభించనున్న కలెక్టర్

కాకినాడ,మేజర్‌న్యూస్ : ఓటు హక్కు వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు బుధవారం ఉదయం 9 గంటలకు నగరంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు కాకినాడ సిటీ నియోజకవర్గ ఈఆర్ఓ, కార్పొరేషన్ కమిషనర్ సి.హెచ్.నాగనరసింహారావు చెప్పారు. స్థానిక రాజా ట్యాంక్ పార్క్ ఆవరణలోని కళాక్షేత్రం నుంచి ప్రారంభమయ్యే ఈ ర్యాలీని జిల్లా కలెక్టర్, కార్పొరేషన్ ప్రత్యేకాధికారి డాక్టర్ కృతికా శుక్లా ప్రారంభిస్తారన్నారు. ర్యాలీ నిర్వహణపై మంగళవారం తన ఛాంబర్‌లో కార్పొరేషన్ అధికారులు, ఏఈఆర్వోలతో సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాజా ట్యాంక్ నుంచి టూ టౌన్ పోలీస్ స్టేషన్, టౌన్ హాల్, మసీద్ సెంటర్, గోల్డ్ మార్కెట్ సెంటర్, జగన్నాధపురం వంతెన, ఎన్టీఆర్ వారధి, దేవాలయం వీధి, త్రిపుర సుందరి ఆలయం,టూటౌన్ ఓవర్‌బ్రిడ్జ్ మీదుగా భానుగుడి జంక్షన్ వరకు ర్యాలీ కొనసాగుతుందన్నారు. ఓటు ప్రతి ఒక్క పౌరుని హక్కు- బాధ్యతగా భావించాల్సిన అవసరం ఉందన్నారు.రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. సచివాలయ కార్యదర్శులు, కార్పొరేషన్ ప్రత్యేకాధికారులు, నోడల్ అధికారులు, ఇతర ఉద్యోగులు బైక్ ర్యాలీలో పాల్గొంటారన్నారు. మైకులు, బ్యానర్లతోపాటు ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రజలను చైతన్యవంతం చేస్తామన్నారు. అలాగే ఈనెల 21వ తేదీ మధ్యాహ్నం రెండు నుంచి నాలుగు గంటల వరకు స్థానిక ఆనందభారతి గ్రౌండ్స్‌లో రంగవల్లుల పోటీలు కూడా నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమాన్ని కూడా ఓటర్లలో చైతన్యం కల్పించేందుకేనని స్పష్టం చేశారు. రంగవల్లుల పోటీలో గెలుపొందిన విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు కన్సోలేషన్ బహుమతులు కూడా అందిస్తామన్నారు. రంగవల్లుల పోటీలలో పాల్గొనేందుకు ఆసక్తి కలిగిన మహిళలు కార్పొరేషన్ టోల్ ఫ్రీనెంబర్ 1800 4255990 నెంబర్‌ను సంప్రదించి బుధవారం సాయంత్రం లోపుగా పేర్లునమోదుచేసుకోవాలనికమిషనర్ సూచించారు.సమావేశంలో డిప్యూటీ కమిషనర్ కోన శ్రీనివాస్, నగరపాలక సంస్థ మేనేజర్ కర్రి సత్యనారాయణ, టిపిఆర్ఓ మానే కృష్ణమోహన్, ఏఈఆర్ఓ మురళీకృష్ణ,సిటీ మిషన్ మేనేజర్ డేగల వెంకటరాజు, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

ఉసులుమర్రులో "గడప గడపకు మన ప్రభుత్వం"

పెరవలి, మేజర్ న్యూస్ : పెరవలి మండలం ఉసులుమర్రు గ్రామం లో డిసెంబర్ 19వ తేదీ మంగళవారం"గడప - గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమం నిడదవోలు శాసనసభ్యులు జి శ్రీనివాస్ నాయుడు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు మాట్లాడుతూ తమ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అధికారుల సమక్షంలో ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని తెలుసుకోవడమే కాకుండా వారి అవసరాలను గుర్తించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే జి.శ్రీనివాస్ నాయుడు తెలియజేశారు ఉసులుమర్రు గ్రామం నందు గడపగడపకూ తిరుగుతూ వృద్ధులు, అక్కాచెల్లెమ్మలు, యువతతో మాట్లాడారు. అన్నా.. రైతుభరోసా సాయం అందిందా.. అవ్వా, తాత పింఛన్ వస్తోందా.. ఆరోగ్యం బాగుందా.. అక్కా వైఎస్సార్ ఆసరా.. చేయూత.. అమ్మ ఒడి డబ్బులు పడ్డాయా అంటూ అప్యాయంగా పలకరించారు. ప్రజలను సమస్యలను తెలుసుకుని వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఇంటిలోనూ నవరత్నాల ద్వారా లబ్ధి పొందుతున్నట్లు ప్రజలు ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు దృష్టికి తీసుకువచ్చారు. లబ్ధిదారులతో మాట్లాడుతూ గత ప్రభుత్వానికి ఇప్పుడు జగనన్న ప్రభుత్వానికి తేడా వివరిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికి కులం,మతం, పార్టీలకు అతీతంగా పథకాలు అందిస్తున్న ప్రభుత్వం దేశంలో ఎక్కడ లేదని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పెరవలి మండలం జడ్పీటీసీ కొమ్మిశెట్టిరామాంజని కిచ్చు, వైసిపి మండల పార్టీ అధ్యక్షులు వీరమల్ల సత్యనారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షులు, ఎంపీటీసీ జన్ని కాశి అన్నపూర్ణ దేవి సచివాలయం ఇంచార్జ్ రామడుగుల సూర్యనారాయణ, దవులూరి శ్రీను మండలం సమైక్య అధ్యక్షురాలు, సచివాలయం కన్వీనర్లు, సచివాలయం సిబ్బంది, గృహ సారధులు,వాలంటీర్స్‌గ్రామ వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విజయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టు మిషను పంపిణీ

ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : విజయ ఫౌండేషన్ యం.డి విజయ బాబు హాస్పటల్ పరిధిలో 50 మందికి శిక్షణ ఇచ్చి 45 మంది మహిళలకు ఉపాధి కోసం కుట్టు మిషనులు పంపిణీ చేశారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా విజయ ఫౌండేషన్ ఛైర్మెన్ విజయ బాబు సి.ఆర్పి ఫోర్స్ ఇండియా అధినేత ఫౌండర్ అండ్ చైర్మన్ జి పాల్ ప్రసాద్, స్వర్ణ సోషల్ సర్వీస్ ఆర్గనేజేషన్ అధినేత్రి స్వర్ణ లత, గ్లోరి మినిస్ట్రీ ప్రతినిధులు సమర్పణ రావు, బేతెలు ప్రార్థన మినిస్ట్రీ ప్రతినిధులు డేవిడ్ రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో సి అర్ పి ఎఫ్ అధినేత ఫౌండర్ అండ్ ఛైర్మెన్ పాల్ ప్రసాద్ మాట్లాడుతూ. మహిళలు తమ స్వయం కృషి తో ముందుకు సాగాలని కుట్టుమిషన్ అనేది ప్రతి కుటుంబ ఉపదికి ఒక అత్యవసరం అయ్యిన నిత్యావసర వస్తువు అని అందరూ ఉపాధిలో కొనసాగాలని మిషన్లు పొందిన ప్రతి మహిళకు సి అర్ పీ యఫ్. సంస్త తరుపున అభివృద్ధిలోకి కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు. స్వర్ణ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఫౌండర్ స్వర్ణ లత మాట్లాడుతూ. ఈ కార్యక్రమం కేవలం పేద మధ్య తరగతి నిరుద్యోగ మహిళలకు ఉపాధి రీత్యా చేపడుతున్నామన్నారు. ప్రతి ఇంటికి ఒక మిషన్ ఉండాలనే మా లక్ష్యంగా భావించి ఈ కార్యక్రమాలు చేపడు తున్నట్లు ఆమె వెల్లడించారు. ప్రతి మహిళ ఒక మహిళ సాధికారత దిశగా అభివృద్ధి వైపు నడుచు కోవాలన్నారు. ఈ కార్యక్రమం విజయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వర్ణ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సహకారంతో ఘనంగా జరిగింది.

కెప్టెన్ సత్య ప్రసాద్‌కి కృతజ్ఞతలు

రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ : ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా సైనిక వెల్ఫేర్ ఆఫీసర్ కెప్టెన్ సత్య ప్రసాద్ శ్రమ పడి కాకినాడ %బాచీ+జ% వారి సౌజన్యంతో రాష్ట్ర వ్యాప్తంగా17 మంది విభిన్న ప్రతిభా వంతులైన మజీసైనికులకు %బాచీ+జ% కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బిలిటీలో భాగముగా కెప్టెన్ సత్యప్రసాద్ కృషితో నేషనల్ అర్మేడ్ ఫోర్సెస్ డే సందర్భముగా రాజ్ భవన్‌లో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతులు మీదుగా నాతో పాటు 4గురుకి హెూండా యాక్టివా త్రీ వీలర్ స్కూటర్ లు అందచేసి నారు .మిగిలిన 12 మందికి అతి త్వరలో పంపిణీ చేయబడును. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తము 17 త్రీవీలరు హెూండా యాక్టివాలు %బాచీ+జ% కాకినాడ %జూ=%లో బాగంగా సాధించుటకు ముఖ్య కారకులు కెప్టెన్ సత్యప్రసాద్ కి కృతజ్ఞతలు తెలుపుటకు నా హెూండా యాక్టివా త్రీ వీలర్ పై రాజమండ్రీ నుండి కాకినాడ జిల్లా సైనిక బోర్డ్ ఆఫీస్ కి విచ్చేసి సైనిక వెల్ఫేర్ ఆఫీసర్ కెప్టెన్ సత్యప్రసాద్ మరియు ఆఫీస్ సూపర్ డెంట్ వెంకటరావు ని ఆఫీస్ సిబ్బందిని కలవడం జరిగింది

రాజకీయ జోక్యాన్ని ప్రేరేపించే నల్ల చట్టం 27/2003ను వెంటనే రద్దు చేయాలి

కొవ్వూరు, మేజర్ న్యూస్ : అధికారులు ముసుగులో రాజకీయ జోక్యాన్ని ప్రేరేపించే నల్ల చట్టం 27/2003ను వెంటనే రద్దు చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరిమి రాధాకృష్ణ అన్నారు. ఈ చట్టాన్ని రద్దు చేయాలని కొవ్వూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు గత కొద్దిరోజులుగా పట్టణంలో రిలే దీక్షలను నిర్వహిస్తున్నారు. మంగళవారం బిజెపి నాయకులు సందర్శించి న్యాయవాదులకు మద్దతు పలికారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షురాలు బొబ్బ భారతి మాట్లాడుతూ ఏపీ ల్యాండ్ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం న్యాయవాదులు పట్టణంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కొవ్వూరు అసెంబ్లీ కన్వీనర్ బీవీ ముత్యాలరావు, స్టేట్ ఎస్సీ సెల్ మోర్చా ఎగ్జిక్యూటివ్ నెంబర్ జిల్లా కేశవ, న్యాయవాది కౌన్సిలర్ పిల్లలమర్రి మురళీకృష్ణ, బార్ అసోసియేషన్ కార్యదర్శి తక్కెళ్ళ చిట్టిబాబు, గంధం శిరీష తదితరులు పాల్గొన్నారు.

ఒంటికాలు మీద నిలబడి నిరసన వ్యక్తం చేసిన అంగన్వాడీలు

పెరవలి, మేజర్ న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు చేస్తున్న నిర్వర్తిక సమ్మెలో భాగంగా డిసెంబర్ 19వ తేదీ మంగళవారం ఎనిమిదవ రోజు సమ్మెలో భాగంగా పెరవలి మండల పరిషత్ వద్దపెరవలి: అంగన్వాడీ వర్కర్స్ సమస్యలు పరిష్కారం పై ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి సమ్మెను పరిష్కరించాలని. అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ పెరవలి ప్రాజెక్ట్ గౌరవ అధ్యక్షులు జువ్వల రాంబాబు డిమాండ్ చేశారు. ఈనెల 12న ప్రారంభమైన అంగన్వాడీ వర్కర్స్ సమ్మె 8వ రోజుకు చేరుకుంది ఈ సందర్భంగా ప్రాజెక్ట్ కార్యాలయం జాతీయ రహదారి ముందు "అంగన్వాడీ వర్కర్స్ ప్రభుత్వ వైఖరి ని నిరసిస్తూ ఒంటి కాలుమీద నిలబడి వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా. రాంబాబు మాట్లాడుతూ వైసీపీ అధినేత. ముఖ్య మంత్రి వైఎస్ జగన్ ఇచ్చిన హామీలనే అమలు చేయాలని కోరుతున్నారని.జగన్ మాట తప్పటం వల్లే కార్మికులు సమ్మెలోకి వెళ్లారని సమ్మెను విచ్ఛిన్నం చెయ్యటానికి సచివాలయం సిబ్బంది. టీచర్స్‌ను ఉపయోగించి ఘర్షణ వాతావరణం సృష్టించటం సరికాదని. వెంటనే సమ్మె పరిష్కారించక పోతే వైసీపీ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించాల్సి వస్తోంది అని రాంబాబు హెచ్చరించారు ఈరోజు తాడిపర్రు సర్పం చ్ కరుటూరి నరేంద్ర బాబు. కర్రవారి సావరం సర్పంచ్ నార్ని రామకృష్ణ సూర్యారావుపాలెం సర్పంచ్ మెండే లలిత కుమారి. శ్రీనివాస రావులు శిబిరాన్ని సందర్శించి సంఘీభావం మద్దతు తెలిపారు రా

భూ హక్కు చట్టం తక్షణం రద్దు చేయాలి - బార్ అసోసియేషన్ సభ్యులు

పెద్దాపురంరూరల్, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ హక్కు చట్టం 27/2023 తక్షణం రద్దు చేయాలని, కోరుతూ మంగళవారం ఉదయం పెద్దాపురంలోని న్యాయవాదులు మున్సిపల్ సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు వేదుల సుబ్రహ్మణ్యం, కార్యదర్శి కందుల నరేష్ కుమార్, సంయుక్త కార్యదర్శి మడికి రాంబాబు, న్యాయవాదులు ఎస్.నరసింహారావు, డి.వి.ఎస్.ఎస్.రామచంద్రరావు, కొత్తెం చంటిబాబు, బొర్రా పద్మాసిని, విశాలాక్షి, విజయలక్ష్మీ, సరస్వతి, వల్లిబాబు, వందే విజయ్‌కుమార్, జొన్నకూటి సుధాకర్, సకురు దుర్గారావు, యం.భానుప్రకాష్, పి.దొరబ్బాయి, మానవహక్కుల సంఘం అధ్యక్షులు నూతలపాటి అప్పలకొండ, పారాలీగల్ వలంటీర్లు కొమ్మోజు వెంకటలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు. వీరికి పలువురు సంఘీభావం తెలిపారు.

విద్యుత్ లైన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి- ఇఇ ప్రభాకర్

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : విద్యుత్ లైన్ల క్రింద గృహ, వాణిజ్య, విశ్రాంతి భవనాలు, పాకలు, నిర్మాణాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎపిఇపిడిసిఎల్ ఇఇ ఎ.వి.ఎన్.డి.ఎస్. ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో భాగంగా తెలుపుతూ గడ్డివాములు వేయుట పశువులు కట్టుట, కరెంటు లైన్‌ల దగ్గర బట్టలు ఆరవేయడం, లైన్ దగ్గరలో ఉన్న చెట్లను విద్యుత్ శాఖ సిబ్బంది దృష్టిలో పెట్టకుండా కొట్టడం, లైన్ క్రింద లారీలు లాంటి వాహనాలు నిలపడం, హైడ్రాలిక్‌తో ట్రక్‌లను లైన్ క్రింద పైకి లేపడం వంటివి చేయరాదని, వీటి వల్ల ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉంటుందని, కావున ప్రజలు, వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని ఇఇ ప్రభాకర్ సూచించారు.

మహిళా, ప్రజా సంక్షేమం కోసం మరింత మెరుగ్గా పనిచేస్తాం - ఎమ్మెల్యే ధనలక్ష్మి

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : రానున్న రోజుల్లో మహిళా, ప్రజా సంక్షేమం కోసం మరింత మెరుగ్గా పని చేయడం జరుగుతుందని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. రాజవొమ్మంగి మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మంగళవారం ప్రధానమంత్రి ఉజ్వల ఎల్పిజి ఉచిత గ్యాస్ కనెక్షన్ పంపిణీ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేశారు. గిరిజన కార్పొరేషన్ రంపచోడవరం డిఎం పార్వతీశం అధ్యక్షతన ఎంపీడీవో యాదగిరి ఈశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండలంలోని పలు పంచాయతీలకు చెందిన 254 మంది లబ్ధిదారులకు అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే ధనలక్ష్మి ఉచిత గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధనలక్ష్మి మాట్లాడుతూ కట్టెల పొయ్యి మీద వంట చేయడం వల్ల మహిళలు అనారోగ్యం పాలవుతున్న తరుణంలో ప్రభుత్వం పేద మహిళలకు 5000 విలువచేసే స్టవ్, బండ, రెగ్యులేటర్, ఉచితం గా భారత్ గ్యాస్ కనక్షన్ లు అందజేయడం జరిగిందన్నారు. ఇవే కాకుండా జగనన్న ప్రభుత్వం వచ్చినప్పటినుండి అమ్మ ఒడి, చేయూతతదితరపథకాల ద్వారా మహిళలు కు పెద్దపీట వేసి ఎన్నో సంక్షేమ పథకాలు అందేలా మన ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వంని ప్రజలు గెలిపిస్తే

జన్మభూమి కమిటీలు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, సర్పంచులు బాగుపడ్డారన్నారు. గెలిపించిన ఓటర్లకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు కదా ఐదేళ్ల పాలనలో వారి ఖాతాలో కనీసం పదివేలు జమ చేసిన దాఖలాలు లేవన్నారు. జగనన్న ప్రజల ఖాతాల్లో నేరుగా లక్షలాది రూపాయలు జమ చేయడమే కాకుండా పోడు భూములకు పట్టాలిచ్చిఅన్నేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిఅమలు చేయడం జరిగిందన్నారు. టిడిపి డ్వాక్రా రుణం, రైతు రుణం మాఫీ చేస్తానని ఏ ఒక్క రుణం మాఫీ చేయలేదన్నారు. టిడిపి ప్రభుత్వంలో నాయకులు ఆడవాళ్ళ మరుగుదొడ్లు సొమ్ములు కాజేసి మరుగుదొడ్లు నిర్మించకుండా దోసుకు తినడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో మీ అందరూ జగనన్నను ఆశీర్వదించాలి అన్నారు. మండలానికి వెయ్యి ఉచిత గ్యాస్ కనెక్షన్లు రాబోతున్నాయని, గతంలో డ్వాక్రా సంఘాల ద్వారా గ్యాస్ కొరకు ఆన్లైన్ చేయడం వల్ల గ్యాస్ కనెక్షన్ రాకపోగా ఇప్పుడు గ్యాస్ కనెక్షన్ పొందే అవకాశం లేకుండా పోయిందని,జగనన్న ప్రభుత్వం పేదలకుఅనేక సంక్షేమ పథకాలు పెట్టడం జరిగిందని జగనన్నకు ఓటేసి గెలిపిస్తే మరిన్ని సంక్షేమ పథకాలు పెట్టి పేదలను ఆదుకోవడం జరుగుతుందని ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, కొంగర మురళీకృష్ణ, అంకం రవికుమార్, సిహెచ్ శివ, నాగులపల్లికుసరాజుఅన్నారు. కనిగిరి గంగా దుర్గ, ఆవు గడ్డ నిర్మలాదేవి, సర్పంచులు గని లక్ష్మి,అగురి సుబ్బలక్ష్మి, భీమిరెడ్డి సుబ్బలక్ష్మి, కామేష్,కనిగిరి వీరబాబు, బొడ్డు వెంకటరమణ,ముసలయ్య, చంద్రరావు, శాంతకుమారి, లబ్ధిదారులు వున్నారు. అడ్డతీగల, మారేడుమిల్లి జీసీసీ మేనేజర్లు జి. చంద్రశేఖర్, ఎం ఎన్. రాజారెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది బ్రహ్మాజీ,వెంకటేష్, అప్పారావులు గ్యాస్ కనక్షన్‌లు అందజేశారు.

అంగన్‌వాడీల భిక్షాటన

- 8వ రోజుకు చేరిన సమ్మె

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : ఎపి అంగన్‌వాడీ వర్కర్స్&హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవధిక సమ్మె 8వరోజు పెద్దాపురం మున్సిపల్ కార్యాలయం వద్ద కొనసాగింది. ఐసిడిఎస్ పరిధిలో ఉన్న అంగన్‌వాడీలు ఈ ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు నెక్కల రాజ్‌కుమార్ పాల్గొని మాట్లాడుతూ సిఎం జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు తుంగలోకి తొక్కారని, వెంటనే అంగన్‌వాడీల న్యాయమైన కొర్కెలను తీర్చాలని ఆయన డిమాండ్ చేశారు. 8 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వానికి ఏమి పట్టనట్లు ఉందని, వెంటనే అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో సమ్మెను మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. పెద్దాపురం బార్ అసోసియేషన్ అధ్యక్షులు వేదుల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ సభ్యులు అంగన్‌వాడీలకి మద్దతు పలికారు. ఈ సందర్భంగా పెద్దాపురంలో పలు వీధులలో అంగన్‌వాడీలు భిక్షాటన చేశారు. ఈ ధర్నాలో అంగన్‌వాడీ యూనియన్ నాయకులు దాడి బేబి, పేపకాయల వీర విజయలక్ష్మీ, ఐతి ప్రియ రంజని, రెడ్డి సీతారత్నం, అమల, నాగమణి, ఫాతిమా, ఎస్తేర్ రాణి, నాగరత్నం, కాలె దేవి, పద్మ, వరలక్ష్మీ, జె.కుమారి, సావిత్రి, స్నేహలత, సావిత్రితో పాటు అంగన్‌వాడీ వర్కర్లు, ఆయాలు పాల్గొన్నారు, సిఐటియు నాయకులు క్రాంతికుమార్, ఎస్.శ్రీనివాస్‌లు మద్దతు పలికారు.

2024 క్యాలెండర్ ఆవిష్కరణ

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : కోనసీమ తిరుమల వాడపల్లి వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి 2024 ఆంగ్ల సంవత్సర క్యాలెండరును ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ఈవో ముదునూరు సత్యనారాయణ రాజు, కమిటీ సభ్యులు, పండితులు ఉన్నారు.

అన్నవరప్పాడులో జల్ జీవన్ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు

పెరవలి, మేజర్న్యూస్ : తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం అన్నవరప్పాడు గ్రామంలో రూ.90.00 లక్షల వ్యయంతో జల జీవన్ మిషన్ పథకంలో భాగంగా నిర్మించు ఓవర్ హెడ్ ట్యాంక్ ట్యాంక్, పైపులైన్ పనులు, కుళాయిల ఏర్పాటు పనులకు డిసెంబర్ 19వ తేదీ మంగళవారం నిడదవోలు శాసనసభ్యులు జి శ్రీనివాస్ నాయుడు శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు తో పాటు అన్నవరప్పాడు గ్రామ సర్పంచ్ పంతం బాల త్రిపుర సుందరి పెరవలి మండల ఎంపీపీ కార్చెర్ల సీతారాం ప్రసాద్, అన్నవరప్పాడు పిఎసిఎస్ చైర్మన్ పంతం నాగులు, స్టేట్ డైరెక్టర్ వైయస్సార్సీపి మండల పార్టీ ప్రెసిడెంట్ వీరమల్ల సత్యనారాయణ, గ్రామ నాయకులు పంతం చిన్న కోటిపల్లి దొర వైసిపి కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

అన్నవరప్పాడు గ్రామ సచివాలయ భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు

పెరవలి, మేజర్ న్యూస్ : తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం అన్నవరప్పాడు గ్రామంలో రూ.27.00 లక్షల వ్యయంతో నిర్మించిన అన్నవరప్పాడు గ్రామ సచివాలయం భవనాన్ని డిసెంబర్ 19వ తేదీ మంగళవారం నిడదవోలు శాసనసభ్యులు జి.శ్రీనివాస్ నాయుడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడుతో పాటు పెరవలి మండల ఎంపీపీ కాశ్చర్ల సీతారాం ప్రసాద్, అన్నవరప్పాడు గ్రామ సర్పంచ్ పంతం బాలా త్రిపుర సుందరి, సొసైటీ చైర్మన్ పంతం నాగులు, స్టేట్ డైరెక్టర్ వైయస్సార్సీపి మడల, పార్టీ ప్రెసిడెంట్ వీరమల్ల సత్యనారాయణ గ్రామ నాయకులు పంతం చిన్న కోటిపల్లి దొర రంగినేడి ఆదినారాయణ, వైసిపి కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

ఖరీఫ్ 2023-2024 ధాన్యం అంచనా

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : ఖరీఫ్ 2023-2024 ధాన్యం సేకరణ పై సంయుక్త కలెక్టర్ ఎన్.తేజ్‌భరత్ మంగళ వారం పత్రికా ప్రకటన జారీ చేశారు. తూర్పుగోదావరి జిల్లాలో ఖరీఫ్ 2023-2024 సీజన్‌లో అంచనా వేసిన వరి సేకరణ 2.52 లక్షల మెట్రిక్ టన్నులు గా లక్ష్యం నిర్దేశించడం జరిగింది. మంగళవారం నాటికి ధాన్యం సేకరణకు సంబంధించి 38,494 కూపన్‌లను జనరేట్ చెయుట జరిగింది.అందుకుగాను 25,151మంది రైతుల నుండి 1,84,546 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చెయ్యడం జరిగినది. ఇప్పటివరకు ధాన్యం కొనుగోలుకు సంబంధించి 20,256 ఎఫ్ టి వో లకు గాను 212 కోట్ల 42 లక్షలు రైతుల ఖాతాలలో జమ చేయుట జరిగింది.

జిల్లాకు అవసరమగు గోనె సంచులకు 6300000 గాను ఇప్పటికే 56,17,843 (89.17%) గోనె సంచులు 232 ఆర్‌బికేల నందు చేర్చడం జరిగినది. కనీస మద్దతు ధర కామన్ వెరైటీ కు గాను రూ. 2183/- లు "గ్రేడ్ ఏ" కుగాను రూ.2203/- లు ధాన్యం కొనుగోలు విషయమై సందేహాలు మరియు ఫిర్యాదుల కొరకు జిల్లా కలెక్టరు వారి కార్యాలయం వద్ద కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. కంట్రోల్ రూమ్ ఉదయం 8.00 నుండి రాత్రి 8.00 గంటల వరకు అందుబాటులో కలదు.

వెయిట్ లిఫ్టింగ్ పోటీల విజయోత్సవ అభినందనలు

- వీసీ ఆచార్య కె.పద్మరాజు

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : ఆదికవి నన్నయ యూనివర్సిటీలో నాలుగు రోజుల పాటు నిర్వహించిన సౌత్ అండ్ వెస్ట్ జోన్ వెయిట్ లిఫ్టింగ్ మెన్ అండ్ ఉమెన్ పోటీలు ఎంతో విజయవంతం జరిగాయని, నన్నయ విశ్వవిద్యాలయ కుటుంబ సభ్యులందరికీ వీసీ ఆచార్య కె.పద్మరాజు అభినందనలు తెలియజేసారు. యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులను, అధ్యాపకులను, అధ్యాపకేతర సిబ్బందిని ఉద్దేశించి వీసీ మాట్లాడారు. 11 రాష్ట్రాల్లో 90 విశ్వవిద్యాలయాల నుండి 800 మంది వెయిట్ లిఫ్టర్స్, కోచ్, సహాయకులు, రిఫరీస్, టీమ్ మేనేజర్స్ మొత్తం వేయి మంది నన్నయ ప్రాంగణంలో నాలుగు రోజులు పాటు తమ క్రీడా ప్రతిభను చూపించి ఆనందంగా తిరిగి వెళ్లారని చెప్పారు. విజయవంతంగా పోటీలు నిర్వహించిన నన్నయ యూనివర్సిటీ పేరును 11 రాష్ట్రాలలోని విశ్వవిద్యాలయాలు స్మరిస్తున్నాయని తెలిపారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఔన్నత్యానికి ప్రతీకగా నిలిచిన ఈ పోటీలు నిలిచాయన్నారు. ప్రారంభోత్సవ సభకు విచ్చేసిన రాష్ట్ర మంత్రులకు, ప్రజా ప్రతినిధులకు, ఉన్నతాధికారులకు, క్రీడా ప్రముఖులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. ఆర్థికంగా హార్దికంగా సహకరించిన జిఎస్ఎల్ మెడికల్ కాలేజీ, గైట్ విద్యాసంస్థలు, ఆదిత్య విద్యాసంస్థలు, శ్రీప్రకాష్ విద్యాసంస్థలు, రోటరీ వారికి, మీడియా మిత్రులకు, విశ్వనాథం భాస్కరరామ్, బడేటి వెంకటరామయ్య, జె.ఎన్.టి.యు.కె. పీడీ డా.శ్యామ్ కుమార్, దొరబాబు, ఏఐయు అబ్జర్వర్ మజర్ ఉల్ కమర్ లను అభినందించారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ కుటుంబ సభ్యులైన అన్ని కమిటీల వారికి, అధికారులకు, ఆధ్యాపకులకు, అధ్యాపకేతర సిబ్బందికి, ట్రాన్స్పోర్ట్ సిబ్బంది, హాస్టల్స్ సిబ్బందికి ముఖ్యంగా ఎన్ఎస్ఎస్ మరియు విద్యార్థి వాలంటీర్స్ కు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నారు. రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ మాట్లాడుతూ వీసీ ఆచార్య కె.పద్మరాజు మార్గదర్శకత్వంలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో నేషనల్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలు విజయవంతంగా జరిగాయన్నారు. అన్ని కమిటీలను చక్కగా పర్యవేక్షిస్తూ పోటీలను విజయవంతంగా నిర్వహించారని తెలియజేసారు. విశ్వవిద్యాలయ ఖ్యాతిని మరింత పెంచే విధంగా ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శ్రద్ధతో ఇచ్చిన పనిని త్రికరణశుద్ధిగా నిర్వహించారని కృతజ్ఞతలు తెలియజేసారు.

జనసైనికుల్లో స్ఫూర్తి నింపిన రాష్ట్ర కార్యదర్శి ప్రియా సౌజన్య

పెరవలి, మేజర్ న్యూస్ : పెరవలి దీపికా ఫంక్షన్ హాల్ లో జరిగిన పెరవలి మండల జనసేన పార్టీ ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథులుగా వచ్చిన నిడదవోలు నియోజకవర్గ జనసేన తెలుగుదేశం పార్టీలకు సమన్వయకర్త బోగవల్లి ప్రసాద్ జనసేన రాష్ట్ర కార్యదర్శి మరొక సమన్వయకర్త ఫైర్ బ్రాండ్ ప్రియా సౌజన్యలు పెరవలి మండల జనసైనికులకు నూతన ఉత్సాహాన్ని ఉత్తేజాన్ని భరోసాను కల్పించారు. అనటంలో సందేహం లేదు 2018 వ సంవత్సరం మార్చి రెండవ తేదీ నుండి నిడదవోలు నియోజకవర్గ జనసేన పార్టీ జెండాను తన భుజంపై మోస్తున్న ప్రియా సౌజన్య ఒక దశలో పెరవలి గ్రామంలో ఇల్లు నిర్మించుకుని ఇక్కడి నుండే నిడదవోలు జనసేన పార్టీని నడిపించాలని ఆలోచించుకున్న సంగతి తెలిసిందే అయితే కొన్ని కారణాలు వల్ల ఆ ప్రయత్నం విరమించు కొని పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. ఇటీవల జరిగిన ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో కూడా జనసేన పార్టీ అభ్యర్థుల విజయానికి తనదైన స్టైల్ లో ప్రచారం చేసి పెరవలి మండలంలో నలుగురు ఎంపిటిసి స్థానాలను జనసేన కైవసం చేసుకోవడంలో కీలక పాత్ర పోషించారు ప్రియా సౌజన్య నిడదవోలు నియోజకవర్గ జనసేన పార్టీ కార్యకలాపాల లో చురుకుగా పాల్గొన్న కాకుండా జన బాట కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. పదవి ఉన్నా లేకపోయినా పార్టీ కోసం నిరంతరం పాటుపడే ప్రియా సౌజన్య నిడదవోలు నియోజకవర్గం లో జనసేన పార్టీ కి దిక్సూచిలా నిలిచారు ప్రస్తుతం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నిడదవోలు నియోజకవర్గ జనసేన తెలుగుదేశం పార్టీల సమన్వయకర్తగా భోగవల్లి ప్రసాద్ ను నియమించడం రాష్ట్ర కార్యదర్శిగా పనిచేస్తున్న ప్రియా సౌజన్య ను వారితో జనసైనికులతో సమన్వయం చేసుకునే బాధ్యత అప్పగించడంతో అధినేత తనకు అప్పగించిన బాధ్యతను అలుపెరగకుండా తిరుగుతూ జన సైనికులను సమన్వయం చేసుకుంటూ ముందుకు కదులుతున్నారు నిడదవోలు నియోజకవర్గ జనసేన రాజకీయాల్లో చురుకుగా పాల్గొంటున్నారు డిసెంబర్ 17వ తేదీ పెరవలి దీపికా కళ్యాణమండపంలో జరిగిన పెరవలి మండల జనసేన కార్యకర్తల సమావేశంలో ఆమె ఉత్సాహభరిత ప్రసంగం పలువురిని ఆకట్టుకుంది జనసేనలో ఫైర్ బ్రాండ్ గా పేరొందిన ప్రియ సౌజన్య తన ప్రసంగంలో అదే ఫైర్ ను కొనసాగించారు జనసైనికులకు తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని జన సైనికులకు ధైర్యం నూరి పోశారు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను సీఎం చేయటానికి నిరంతరం కష్టిస్తానని అధినేత ఏ బాధ్యత అప్పగించిన ఆ బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తానని ఆమె జన సైనికుల హర్షధ్వనాలు మధ్య ప్రసంగించారు అనంతరం పెరవలి మండల జనసైనికులు పార్టీ రాష్ట్ర కార్యదర్శి ప్రియా సౌజన్యను భారీ గజమాలలతో సత్కరించారు.

ఈ నెల 26 నుంచి ఆడుదాం ఆంధ్ర..

గోకవరం, మేజర్ న్యూస్ : ఈనెల 26వ తేదీ నుండి ప్రభుత్వం ఆదేశాల మేరకు నెల రోజులు పాటు జరిగే ఆడుదాం ఆంధ్ర అనే కార్యక్రమంలో ఐదు రకాల గేమ్స్ పెట్టడం జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి టంకాల శ్రీనివాసరావు తెలిపారు. మండలంలో ప్రతి గ్రామంలో తమ సచివాలయ పరిధిలో జరిగే ఈ క్రీడలలో ఆసక్తి కలవారు తమ పరిధిలో ఉన్న సచివాలయంలో పేరు నమోదు చేసుకోవాలన్నారు. గెలుపొందిన విజేతలకు విలువైన బహుమతులను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కోకో, కబాడీ, వాలీబాల్, సెటిల్, బ్యాట్ మెటీన్, ప్రతి సచివాలయంలో ఈ క్రీడలు ఆడడానికి మహిళల టీం, మగవాళ్ళ టీం, రెండు టీములుగా ఆడటం జరుగుతుందని సెక్రటరీ తెలిపారు. బహుమతులు మండలంలో గెలుపొందిన వారికి, జిల్లాలో గెలుపొందిన వారికి, స్టేట్లో గెలుపొందిన వారికి వాటికి తగ్గ విధంగానే బహుమతులు ఉంటాయని తెలిపారు. ఈ క్రీడలు ఆడేందుకు పంచాయతీ అధికారి శ్రీనివాసరావు. హై స్కూల్. రాజమండ్రి వైపు ఉన్న లేఅవుట్. బిఎస్సార్ కాలేజ్, డ్రైవర్స్ కాలనీలో లేఅవుట్ ఈ గ్రౌండ్లను పరిశీలించారు. బహుమతులు మాత్రం 35 వేల రూపాయల నుండి, రెండు లక్షల వరకు బహుమతులు ఉంటాయని తెలిపారు. ఈ క్రీడలలో 15 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల వయసు గలవారు పాల్గొనవచ్చని పంచాయతీ కార్యదర్శి టంకాల శ్రీనివాసరావు తెలిపారు.

గ్రామంలో అంగన్వాడీల బిక్షాటన

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : ఎనిమిది రోజుల నుండి అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు మండల కేంద్రమైన రాజవొమ్మంగి లోతమ సమస్యలను పరిష్కరించాలనిధర్నా, రిలే దీక్షలు నిర్వహించడం జరుగుతుంది. దీనిలో భాగంగా మంగళవారం అంగన్వాడీలు గ్రామంలో బిక్షాటన చేపట్టారు.ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో చేపట్టిన నిర్వాదిక సమ్మె తలపెట్టిన నేపథ్యంలోతొలుత రాజవొమ్మంగి ఆర్అండ్బి అతిథి గృహం ఎదురుగా శిబిరానికి మండలంలోని అంగన్వాడీలు వండలాదిగా చేరుకున్నారు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా బిగ్గరగా నినదించారు. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల కార్యదర్శి కె వెంకటలక్ష్మి,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి రామరాజు మాట్లాడారు, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా మొండి వైఖరి విడిచిపెట్టి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు, ముఖ్యమంత్రి జగన్ ఇచ్చిన హామీను అమలు చేయమని అడుగుతుంటే ప్రభుత్వ ఉన్నతాధికారులు చర్చలకు పిలిచి బెదిరింపులకు దిగడం సరికాదన్నారు.,శక్తికి మించి పనిచేస్తున్నా అంగన్వాడీలకు కనీస వేతనాలు అమలు కావడం లేదన్నారు.,పని ఒత్తిడి తట్టుకోలేక అనేకమంది అనారోగ్యాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నారులు,గర్భిణీలు, బాలింతలకు సేవలు అందిస్తున్న వారు ఇబ్బందులకు గురవుతున్నారని,విధలేని పరిస్థితుల్లోనే ఈ సమ్మెకు దిగాల్సి వచ్చిందని స్పష్టం చేశారు.,ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ మండల నాయకులు చిన్ని కుమారి, రమణి,సుందరమ్మ, సత్యవతి,రాజేశ్వరి, మంగా,రాణి పెద్ద సంఖ్యలో అంగన్వాడీలు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా సవరణపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : ఓటర్ల జాబితాలో ఓటర్ల గురించి అభ్యంతరాలు ఉంటే వాటిని స్వీకరించి నమోదు చేసుకోవడం జరుగుతుందని, ఈఆర్వో మరియు ఆర్డీఓ జె.సీతారామారావు తెలిపారు. మంగళవారం సాయంత్రం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయం నందు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఆర్వో తెలుపుతూ పెద్దాపురం నియోజకవర్గంలో ఓటర్లుగా చేర్చేందుకు అర్హతగా ఉన్నవారు ఫారం-6కు 201 ధరఖాస్తులు, మరణించినవారు లేదా శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లినవారు ఫారం-7కు 210 ధరఖాస్తులు మరియు ఓటర్ల జాబితాలో మార్పులు సవరణ కొరకు ఫారం-8కు 293 ధరఖాస్తులు సహాయ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి తెలిపారు. గత వారంలో వచ్చిన చేర్పులు, తొలగింపులు, దిద్దుబాట్లు ఫారం-9, ఫారం-10, ఫారం-11, ఫారం-11ఎ, మరియు ఫారం-11బి లకు సంబంధించిన ధరఖాస్తులు జాబితా మరియు క్లైములు, మరియు అభ్యంతరాలు (ఫారం-6, ఫారం-7, ఫారం-8) లకు సంబంధించిన క్లైములు వెంటనే ఆన్‌లైన్ చేసి వాటిపై చర్యలు తీసుకోవాలని సూపర్‌వైజర్లను ఆర్డీఓ ఆదేశించారు. ఓటర్ జాబితా నందు సవరణ ప్రక్రియ సంబంధించి రాజకీయ పార్టీ ప్రతినిధుల యొక్క సలహాలు, సూచనలు తీసుకోవడం జరిగింది. అలాగే నియోజకవర్గానికి సంబంధించి పి.ఎస్.ఇ., డి.ఎస్.ఇ. ఎంట్రీలు 1432 కలవని,వాటికిసంబంధించి ఫారం-7 లు 389, ఫారం-8కు 83 పెట్టినట్లు తెలిపారు. ఈ సమావేశంలో జడ్పిటిసి గవరసాన సూరిబాబు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఏఈఆర్వోలు మున్సిపల్ కమీషనర్ జె.సురేంద్ర, తహశీల్దార్ వజ్రపు జితేంద్ర, సామర్లకోట తహశీల్దార్ కుమారి, సూపర్‌వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

బాడీ బిల్డింగ్‌లో గోల్డ్ మెడల్ విజేతకు అభినందన

పెద్దాపురం,మేజర్న్యూస్ : ఈ నెల 16వ తేదిన రాజమహేంద్రవరంలో ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయంలో నిర్వహించిన శరీర సౌష్ఠవ పోటీలలో 75 కెజిల విభాగంలో దివిలి గ్రామానికి చెందిన టి.ప్రశాంత్ బంగారు పతకం సాధించారు. త్వరలో కాళికట్‌లో జాతీయ స్థాయిలో నిర్వహించే పోటీలకు హజరు కానున్నట్లు హనుమాన్ వ్యాయమ శాల నిర్వాహకులు కొల్లి రాజు, మేడిశెట్టి వెంకటేష్‌లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రశాంత్‌ను వారు ప్రత్యేకంగా అభినందించారు. అలాగే ఈ నెల 10న భీమవరంలో నిర్వహించిన గోదావరి జోన్ పోటీలలో ద్వితీయ స్థానం, 17న అనకాపల్లిలో నిర్వహించిన మిస్టర్ ఆంధ్రా శరీర సౌష్ఠవ పోటీలలో 4వ స్థానం సాధించారని కొల్లి రాజు తెలిపారు. పెద్దాపురం పట్టణంలో హనుమాన్ వ్యాయమ శాలలో శిక్షణ పొంది, వివిధ ప్రాంతాలలో జరిగే పోటీలలో పాల్గొని, పతకాలు ప్రశాంత్ సాధించడంఎంతోఅభినందించదగ్గవిషయమని నిర్వాహకులు కొల్లి రాజు, మేడిశెట్టి వెంకటేష్, దుర్గాప్రసాద్‌లు తెలిపారు.

ఓటరు నమోదుపై ర్యాలీ

- పాల్గొన్న ఆర్డీఓ, డిఎస్‌పి